ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 10 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 143 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సుంకిశాల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే



# నగరంలో డిజిటల్ సర్వే

### చాపకింది నీరులా వివరాల సేకరణ
### సమగ్రతకోసమే అంటున్న ఆమ్రపాలి
### అయినా ప్రజల్లో తొలగని అనుమానాలు





హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే డిజిటల నంబర్లు కేటాయిస్తామని అంటున్నా..ఆస్తి మదింపునకే అన్న విమర్శలు కూడా ఉన్నాయి. సర్వేపై ఎలాంటి అపోహలు అసవరం లేదని కమిషన్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చని అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని అమ్రపాలి అన్నారు. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్టమెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకో నున్నారు. భవనం లేదా ప్లాట్ ఫొటోలు. భవనానికి పేరుంటే పేరు, ఇంటిముందు రోడ్డు వెడల్పు, ప్లింత్ ఏరియా, ఎన్ని అంతస్తులు, ఎన్ని ప్లాట్స్, ఎన్ని లిఫ్టులు, పార్కింగ్ ఏరియా ఎంత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల వివరాలు సేకరిస్తారని తెలుస్తోంది. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల

## మనీష్ సిసోడియాకు భారీ ఊరట

### బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు
### 17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి



న్యూఢిల్లీ,ఆగస్ట్9: సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం లతుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

### ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు
### ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్9(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి

## ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

### వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
### రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
### ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం,ఆగస్ట్9(అక్షరం న్యూస్):**
రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

### కాళేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ
### సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు
### ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి



## టమాటా రైతులకు మంచికాలం

### అమాంతంగా పడిపోకుండా ధరల స్థిరీకరణ
### ధరలు పెరగడంతో ఆనందంలో రైతాంగం



ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన టమోటా రైతులు క్రమంగా లాభాల్లో పడుతున్నారు. ఇటీవల టమాటా ధరలు గతంలో లాగా అమాంతంగా పడిపోవడం లేదు. మార్కెట్లో స్థిరీకరణ సాగుతోంది. ఇటీవల మరోమారు టమాటా ధరలు అమంతంగా వందకు పెరిగాయి. ఇప్పుడు 40-50 మధ్యన కొనసాగుతున్నాయి. దీంతో రైతులకు గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. పంట ఎక్కువగా సాగు

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

### ఆదివాసీలది ప్రాచీన సంస్కృతి.. దీని పరిరక్షణకు ప్రభుత్వం కృషి
### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్9(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయమైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు. ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే... ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు. కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం,

# ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఈరాష్ట్ర బ్జడెట్లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్రన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. ఈరాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్క టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

## ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

ఖమ్మం,ఆగస్ట్9: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూటీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.

ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## టమాటా రైతులకు మంచికాలం

చేసి గిట్టుబాటు ధరలు దక్కడంతో లాభాలు పండించారు. గతంలో ఏటా పండించిన పంటలకు పతనమైన ధరలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఇటీవలి ధరలు భారీగా లాభాలు తెచ్చి పెట్టాయి. గతంలో టమోటా ఇతర ఉద్యాన పంటలకు, పూలతోటల సాగుకు ఎకరాకు రూ.5 నుంచి 15 వేల వరకూ ప్రభుత్వం ప్రోత్సాహకరంగా అందజేసేది. దీంతో పెట్టుబడులకు రైతులు తడుముకోవలసిన పని ఉండేది కాదు. అదే విధంగా టమోటా ధరలు కనిష్ట స్థాయికి పడిపోయినప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ధరల పతనాన్ని నియంత్రించేది. గత మూడేళ్లుగా ఆ పరిస్థితులు లేవు. ఏ పంట పెట్టాలన్నా రైతులు పెద్ద సాహసమే చేయాల్సి వచ్చేది. ఇక్కడ రైతులు కష్ట, నష్టాలను ఓర్చుకుంటూ ఏళ్లుగా టమోటా పంటనే సాగు చేస్తూ జీవనం సాగించారు. ఎకరా పొలం దగ్గర నుంచి పది ఎకరాల పొలం ఉన్న రైతు వరకు ఈ సీజన్‌లో ఎంతో కొంత పంట సాగు చేస్తేనే వారికి తృప్తి. అంతేకాక అధునాతన పంట విధానంతో జిల్లా, ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇప్పుడు లాభాలు లక్షల్లో ఆర్జిస్తున్నారు. ఇక తమకు ధోకా లేదన్న రీతిలో ధీమాగా ఉన్నారు. పంట సాగు ప్రకృతి వైపరీత్యాలు, ధరలు పతనంతో కుదేలు చేసినా మంచి రోజులు రాకపోతాయా అన్న ఆశతో ఇంతకాలం ఎదురు చూశారు. అనూహ్య రీతిలో మే నెల చివరివారం నుంచి టమోటా ధరలు పుంజుకున్నాయి. జూన్‌లో ధరలు చుక్కలనంటాయి. మదనపల్లె, కలికిరి, పలమనేరు, కలకడ, గుర్రంకొండ మార్కెట్లలో కిలో రూ.వందకు చేరుకుంది. బహిరంగ మార్కెట్లలో వినియోగదారులు కిలో రూ.100 నుంచి రూ.125 వరకూ ధర పెట్టి కొనక తప్పలేదు. ఈ సీజన్‌లో ధైర్యం చేసి సాగు చేసిన కొంతమంది రైతులను లక్షాధికారులను చేసింది. ధరలు ఆశాజనకంగా ఉండటంతో అప్పటి వరకూ స్తబ్దుగా ఉన్న రైతులు టమోటా సాగుకు పూనుకున్నారు. దీంతో దిగుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన టమోటాలు మార్కెట్లను ముంచెత్తాయి. ఫలితంగా ధరలు కూడా కలిసివచ్చి రైతులను లక్షాధికారులను చేశాయి. ఎకరాకు దాదాపు రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి రెండు చేతుల ఆర్జించారు. ప్రతికూలతలను అధిగమించి పంటను సాధించి ధరలు పెరగంతో రైతులకు ఊరట దక్కింది. రైతులకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకుంటే రైతులకు కొంతైనా ఉపశమనం కలుగుతుంది. ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. భారీ పంట వ్యయంతో కూడిన టమోటా సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. విధి వక్రీకరిస్తే తలకిందులయ్యే పరిస్థితి ఎదురవుతోంది. రైతులకు అధికారులు తమ సూచనలు, సలహాలు అందించి టమోటాలో అంతర పంటల సాగు ఇతర లాభదాయకమైన పంటల సాగుపై అవగాహన కల్పిస్తే నష్టాల నుంచి రైతు బయట పడే ఉపశమనం కలుగుతుంది.

## సుంకిశాల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

**సంఘటన చిన్నదే.. నష్టం తక్కువే**

**ఆందోళన వద్దు.. కాంట్రాక్టర్ భరిస్తారు**

**ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు సరికాదు: గుత్తా**

నల్లగొండ,ఆగస్ట్9: బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల పంప్ హౌజ్ పనులు జరిగాయని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను శుక్రవారం మంత్రులు పరిశీలించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి ఉత్తమ్ సుంకిశాల పంప్ హౌజ్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసింది.. వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు విచారణ చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరువాత వారితో చర్చించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందన్నారు. సుంకిశాల ఘటనపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జరిగిన ఘటన చిన్నదేనని, నష్టం కూడా తక్కువేనని, దానిని కాంట్రాక్టరే భరిస్తారని ఉత్తమ్ చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణం పూర్తి కావడానికి ఒకటి, రెండు నెలలు ఆలస్యం అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్ఎల్బీసీని తాము పూర్తి చేస్తామని చెప్పారు. డిండి ఎత్తిపోతల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ఎందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సుంకిశాల ప్రాజెక్టు కూలడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతే కారణం అని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. సుంకిశాలలో నిర్మించిన ప్రాజెక్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. ప్రాజెక్టు కూలిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామ న్నారు. జరిగిన నష్టాన్ని నిర్మాణ సంస్థే భరిస్తుందన్నారు. ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నామని.. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సుంకిశాల పంప్ హౌస్ ను ఎందుకు ప్రారంభించారో కేసీఆర్, కేటీఆర్ కే తెలియాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని అన్నారు. ఇది కేసీఆర్ మానస పుత్రికనో లేక కేటీఆర్ మానస పుత్రికనో అర్థం కావడం లేదని విమర్శించారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని.. కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సరికాదని గుత్తా పేర్కొన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం జరిగినంత వేగంగా కృష్ణా నది ప్రాజెక్టుల పనులు జరగడం లేదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

## నరేందర్ ఇంట్లో సోదాల్లో భారీగా నగదు లభ్యం

### ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం

### అత్యధికంగా నగదు పట్టుబడ్డ కేసుగా గుర్తింపు

నిజామాబాద్,ఆగస్ట్9: ఏసిబి వలలో భారీ తిమింగలం పట్టుబడింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా అధికారులు అభివర్ణించారు. దీంతో నిందితుడు ఏమేరకు ఆస్తిపాస్తులను వెనకేసుకొచ్చాడో ఇట్టే అర్థమవుతుంది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్యాంకు ఖాతాలో మరో కోటి రూపాయలు ఉన్నట్టు గుర్తించారు. 50 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు విలువైన 17 ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6.07 కోట్ల రూపాయలుగా ఏసిబి అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా ఏసిబి అధికారులు పేర్కొంటున్నారు. ఏసిబి డిఎస్పి నేతృత్వంలో శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని వినాయక్‌నగర్‌లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంటికి వెళ్లి సోదాలు మొదలుపెట్టారు. అదే సమయంలో మూడుచోట్ల ఏసిబి అధికారులు తనిఖీలు చేశారు. ఆయా సోదాల్లో భాగంగా ఆయన ఇంట్లో భారీగా నగదు లభ్యం కావడంతో కౌంటింగ్ మిషన్‌లను అప్పటికప్పుడు తెప్పించి నగదును లెక్కించారు. నగదు నిల్వలను చూసి ఏసిబి అధికారులు సైతం నివ్వెరపోయారు. చిన్న చిన్న మూటల్లో 500 రూపాయలను కట్టలు కట్టి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో ఉన్న ఆభరణాలతో పాటు నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో విలువైన స్థలాలకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ సుమారు 6 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నరేందర్‌తో పాటు ఆయన భార్య, తల్లి బ్యాంకు ఖాతాల్లోనూ కోటి రూపాయలు సైతం గుర్తించారు. నిందితుడు నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నరేందర్ మున్సిపాలిటీలో క్లర్క్‌గా ప్రస్థానం మొదలుపెట్టి రెవెన్యూ అధికారిగా 20 ఏళ్లుగా పాతుకుపోయి పని చేస్తున్నాడు. గతంలోనూ అధికారులు నరేందర్ అక్రమాలను గుర్తించి ఒక్కసారి సస్పెండ్ చేశారు. తాజా దాడులు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి.



## మనీష్ సిసోడియాకు భారీ ఊరట

విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు ఢిల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జైలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జైలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం,

బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోడియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జైలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి. సిసోడియా విచారణకు సహకరించడం లేదని, జాప్యం చేస్తున్నారని, అనవసరపు పత్రాలను తనిఖీ చేయాలని కోరుతున్నారని సుప్రీంకోర్టుకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. సిసోడియాకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును దర్యాప్తు సంస్థలు కోరాయి. గతేడాది అక్టోబర్ నుంచి తనపై ఉన్న కేసుల్లో ఎలాంటి పురోగతి లేదని కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిసోడియా కోరారు. మొత్తానికి ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు, హస్తకళలను తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు. కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, ట్రైకార్ చైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం తదితరులు పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

## నగరంలో డిజిటల్ సర్వే

మేర డ్రోన్ సర్వే పూర్తయినట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు. జీఐఎస్ సర్వే ఇప్పటి వరకు హైదరాబాద్‌లో జరగలేదని అలా జరిగితే స్టార్టప్ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. శాటిలైట్, డ్రోన్, ఇంటింటి పర్యటనతో తీసుకున్న వివరాల ఆధారంగా జరిగే మ్యాపింగ్‌తో జరిగే ప్రయోజనాలు భవిష్యత్‌లో ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. కబ్జా అనే మాట లేకుండా చేయొచ్చని తెలిపారు. చెత్త సేకరించే వాళ్లు తమ ఇంటికే కొన్నిసార్లు రావడం లేదని దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని పలువురుఅన్నట్లు అమ్రపాలి ఉదాహరిస్తూ... ఇక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు కూడా ఉన్నాయని... ఇకపై చెత్త సేకరించిన ఇంటి నెంబర్ ఫోన్లో అప్‌లోడ్ చేస్తే ఆ ఇంటి నుంచి చెత్త తీసుకున్నట్టు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అవుతుందని తెలిపారు. అలా హైదరాబాద్‌లో ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. ఎంత సిబ్బంది కావాల్సి ఉంటుందనే తెలుస్తుందన్నారు. ఈ సర్వేపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని కేవలం భవనాల వివరాలు, పీటీఐఎన్ వివరాలు మాత్రమే తెలుసుకుంటారని పేర్కొన్నారు. అంతుకు మించిన వివరాలు అడగబోరని అన్నారు. ప్రజలు చెప్పే వివరాలు జీహెచ్ఎంసీకి మాత్రమే తెలుస్తాయని వేరే వ్యక్తులకు తెలిసే ఛాన్స్ లేదన్నారు. గోప్యత పాటిస్తామని వివరించారు. పొరపాటున తప్పుడు సమాచారం ఇచ్చినా తర్వాత సరిచేసుకునే వీలు కూడా ఇస్తామన్నారు. ఓనర్‌షిప్ వివరాలు పట్టించుకోబోమని తెలిపారు.

## శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

**నీటి నిల్వ సామర్థ్యం క్రమేపి తగ్గుదల**

**నిపుణుల నివేదికను పట్టించుకోని నాటి బిఆర్ఎస్**

నిజామాబాద్,ఆగస్ట్9: శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగు తున్నాయని, పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. మొన్నటి వేసవిలో చుక్కనీరు లేకుండా ఎండిపోయింది. అప్పుడే పూడికను గుర్తించి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించినా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. గతంలో చెరువుల్లో పూడిక తీసామని చెప్పకున్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోలేకపోయింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్దం పూర్తయినా ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడి పోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు. పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని గతంలోనే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతి యేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టును 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళ్లు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసు కోలేదు. ప్రాజెక్టు అధికారులు మాత్రం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ సర్వే చేసింది వాస్తవమేనని తెలిపారు. దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని వారు తెలిపారు. ప్రభుత్వం ఎస్సారెస్పీపై దృష్టి సారించి చర్యలు చేపడితే నీటి నిల్వ సామర్థ్యం పెరగగలదు. ఈ వర్షాకాలం ముగిసిన తరవాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు పూనుకుంటే మంచిదని రైతులు అంటున్నారు.

# గ్రంథాలయాలను విద్యార్థులకు అనుకూలంగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-08 అక్షరం న్యూస్**

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అనుకూలంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని జిల్లా గ్రంథాలయాన్ని, పెద్దపల్లి లోని అమర్ నగర్, హయత్ నగర్ , సుల్తానాబాద్ లో ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్ లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గ్రంథాలయం ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వకుండా మట్టితో నింపాలని, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రంథాలయంలో విద్యార్థుల కోసం అవసరమైన మేర టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని, గ్రంథాలయం లో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా లైటింగ్, ఫ్యాన్, చైర్స్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గ్రంథాలయానికి ఆకర్షణీయంగా ఉండే మంచి పెయింటింగ్ వేయించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లిలోని అమర్ నగర్, హయత్ నగర్, సుల్తానాబాద్ మండలం లో ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అక్కడ



అవసరమైన సదుపాయాలు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకరణాలకు ప్రత్యేక శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఈఓ భూఖ్య బన్నజీ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -09(అక్షరం న్యూస్ )**

తెలంగాణ సమగ్ర శిక్ష, హైదరాబాద్, ఆర్టిఫిషల్ లింబ్స్ మనుఫాక్చరింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లోని సి నారె కళామందిర్ నందు దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేయనున్నారు అని ముస్తాబాద్ మండల విద్యాధికారి భూక్యా బన్నాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిభిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి, ఉపకరణాల అవసరమయిన దివ్యాంగులను గుర్తించి, వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేస్తారని తెలిపారు శిభిరానికి హాజరయ్యే దివ్యాంగులు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఆదాయ ధ్రువీకరణ పత్రం /రేషన్ కార్డు జిరాక్స్ కాపీ, సదరం సర్టిఫికెట్ ( వైకల్యం 40% కన్నా ఎక్కువగా ఉండాలి. )సదరం సర్టిఫికెట్ లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికెట్ పొంది, దానిపైన మండల విద్యాధికారి/ప్రధానోపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించి తీసుకురావాలి.
రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు (వైకల్యం ఫొటోలో కనిపించే విధంగా ఉండాలని,
0-18 సం. వయసు గల దివ్యాంగులు అర్హులు.అని తెలిపారు సదరం సర్టిఫికెట్ ఉన్న వారందరూ మీ దగ్గరలోని మీసేవ కేంద్రం కు వెళ్లి ఉడిద యూ డీ ఐ డీ ఎన్రోల్మెంట్ చేసుకొని కాపీ తీసుకు రావలెనని తెలిపారు యూ డీ ఐ డీ ఉన్న వారికి మాత్రమే అవసరమైన ఉపకారణాలను ఇస్తారని లేనిచో ఇవ్వరని తెలిపారు. అర్హులైన వారికి బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిళ్లు,చేతి కర్రలు, చంక కర్రలు వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిల్లు,రోలేటర్స్, వినికిడి యంత్రాలు దివ్యాంగులకు స్మార్ట్ ఫోన్లు ఇలా అనేక రకాలుగా వారికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు మండల పాఠశాల ల



ప్రధానోపాధ్యాయులు, ఐ ఈ ఆర్ పీ , అంగన్వాడీ టీచర్స్ మండలం లో అర్హులైన దివ్యాంగులు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని,దివ్యాంగులైన విద్యార్థులను ఈ శిబిరానికి హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు ఈ క్యాంపుకు సంబంధించిన వివరాల కొరకు సంబంధిత మండల ముస్తాబాద్.ఐ ఈ ఆర్పీ . గౌతమి. ఫోన్ నెంబర్ . 9866421575 ను సంప్రదించాలని కోరారు

# ఆదివాసీ చట్టాలు అక్కరకు రాని చుట్టాలు...

**వివక్ష లేని సమాజం కోసం పోరాడుదాం...**
**అడవి సంరక్షణ సవరణ బిల్లును వ్యతిరేకిద్దాం...**
**ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండించాలి...**
**పోడు భూముల పట్టాలకై పోరాడుదాం...**
**ఏఐటిఎఫ్ ఆలిండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు జి. సక్రు...**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు9/అక్షరం న్యూస్...**

ఆదివాసీ చట్టాలు అక్కరకు రాని చుట్టాలుగా మారాయని, నేడు జరుగుతున్న ఉత్సవాలు పాలకవర్గాల అవసరాల కోసమే తప్ప ఆదివాసీలను కాపాడటానికి కాదని, నిజమైన ఆదివాసీ దినోత్సవం ఆదివాసీల అవసరాలు, ఆకాంక్షలు నెరవేర్చేదిగా ఉండాలని ఏఐటీఎఫ్ ఆలిండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు జి. సక్రు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం,చిన్నకిష్టాపురం,ఎస్టి కాలనీ,నగరం, గుంపెల్లగుడం గ్రామాలలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా తెలంగాణ ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు జి. సక్రు మాట్లాడుతూ,ప్రపంచ ఆదివాసీల రక్షణ కోసం మొట్టమొదటిసారిగా జెనీవాలో 1982 ఆగస్టు 9న ప్రపంచ దేశాల వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని 170 దేశాల ప్రతినిధులతో ఐక్యరాజ్యసమితి నిర్వహించిందని, దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్త ఆదివాసులపై సమగ్ర అధ్యయనం చేసిన ఐరాస ఆదివాసుల సమస్యలు అన్ని దేశాలలో ఒకే విధంగా ఉన్నాయని గుర్తించి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరపాలని నిర్ణయించిందని, కానీ పాలక ప్రభుత్వాలు ఈ దినోత్సవాన్ని నిర్వహించడంలో ఆదివాసుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఈశాన్య భారతంలో మధ్యభాగంలో సామ్రాజ్యవాద రూపంలో ఉన్న పాలకులు ఆదివాసీలపై యుద్ధం ప్రకటించారని భారత దేశ మూలవాసులైన ఆదివాసీలను అంతమొందించే చర్యలు మన ముందు జరుగుతున్న, పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. లక్షల కోట్ల విలువైన అడవి సంపద మీద కార్పోరేట్ల కన్ను పడ్డదని ఆదివాసీలను ఖాళీ చేయించే పని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనే ఒక నిర్దిష్టమైన రూపం తీసుకుందని అంతకు ముందు కూడా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రైవేటు సంస్థలు



ఆదివాసీలను నిర్వసితులను, విస్తాపితులను చేసి అక్కడ నుండి సంపదనం తరలించే పని చేశారని, అయితే అది ఎంతో కొంత పరిమితులతో ఉండి మొత్తం అడవులన్నీ కొల్లగొట్టాలని గత 20 సంవత్సరాలు నుండి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసులకు జీవనాధారమైన పోడు భూములను ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఆక్రమణ కొనసాగిస్తూనే ఉందని,దీన్ని వ్యతిరేకించిన ఆదివాసుల నుండి విప్లవకారుల పై ప్రభుత్వాలు నిర్బంధాలు కొనసాగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మన చట్టాలకు తూట్లు పొడుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న ఆదివాసి వ్యతిరేక చర్యలు అన్నిటిని వ్యతిరేకించాలని మన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూనెం లక్ష్మీనారాయణ, వెంకటమ్మ, రవి,రాంబాయి,మంగయ్య, సురేష్,రమేష్,రంగమ్మ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 09 అక్షరం న్యూస్**

వన మహోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి రెడ్డి మొక్కలు నాటరు శుక్రవారం పెద్దపల్లి పట్టణ పరిధిలోని 17వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి ఆవరణలో మొక్కలు నాటారు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమతా రెడ్డి కమిషనర్ ఆకుల వెంకటేష్ పూజలు నిర్వహించారు అనంతరం పెద్దమ్మ నగర్ నుండి బైపాస్ రోడ్డులో కౌన్సిలర్లు ప్రజలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ లక్ష్యం పర్యావరణం పరిరక్షణ అని మన మన ఇంటి ఆవరణలో విరి విరిగా ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు మొక్కలు పెంచుదాం చెట్లను పరిక్షించుకుందాం అన్నారు పర్యావరణాన్ని కాపాడుదాం అని గ్రీన్ కవర్ లక్ష్యంగా ఈ ఏడది ప్రతి ఇంటిని ప్రతి ఊరును పచ్చదనంతో ఉండేలా పెద్దపల్లి పట్టణ ప్రజలందరూ ఒక్కొక్కరు ఒక మొక్క నాటాలనీ మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలను మనమిచ్చే విలువైన కానుక అని రాష్ట్రమంతట వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాము కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కౌన్సిలర్లు కొలిపాక సంధ్య చిరంజీవి భూతగడ్డ సంపత్ షాహిద సాబీర్ ఖాన్ పాగాల సోనీ శ్రీకాంత్ రాజాం మహాంత మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్ అనిల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు వర్క్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్ రాముడు వాణి మున్సిపల్ సిబ్బంది మరియు ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక రాజేశం మౌటం ఆశలు వేల్పుల లక్ష్మీ నర్సయ్య బొజ్జ రాజు పోలుదాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -09(అక్షరం న్యూస్ )**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీసీ నిరుద్యోగ యువత నుంచి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల , బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.బీసీ విద్యావంతులైన నిరుద్యోగ యువతకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు 90 రోజులు నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ స్కిల్ డెవలప్మెంట్, అండ్ ట్రెనింగ్ ప్రోగ్రామ్ ను ఎల్ జి హెూప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ, కుషాయిగూడ, హైదరాబాద్' ద్వారా 100 మంది అభ్యర్థులకు హైదరాబాద్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు శిక్షణ కార్యక్రమం పూర్తయిన అనంతరం ఎల్ జి హెూప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ద్వారా ప్లేస్మెంట్లు కూడా అందించబడతాయని తెలిపారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4000 చొప్పున 3 నెలల పాటు స్టైపెండ్ ను ఈ సంస్థ మంజూరు చేస్తుందని తెలియజేశారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్న ఎస్.ఎస్.సి. /ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు పై శిక్షణకు అర్హులని వెల్లడించారు. ఇందుకు ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 24వ తేదీ వరకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. టి జి బి సి స్టడీ సర్కిల్. సి జి జి. జిఓవి. ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఇందుకు తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5.00 లక్షల లోపు ఉండాలని,ఎస్.ఎస్.సి. మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు,9381888746, 08732-223004 నంబరులలో కార్యాలయ పని వేళల్లో(ఉదయం 10నుండి సాయంత్రం05)వరకు సంప్రదించాలని కోరారు.

# నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ని సన్మానించిన పీఏసీఎస్ వైస్ చేర్మెన్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -09(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ లో ఇటీవలే ఎస్.ఐ గా భాధ్యతలు స్వీకరించిన గణేష్ ను పోలీసు స్టేషన్ లో పోతుగల్ పీఏసీఎస్వైస్ చేర్మెన్ మెరుగు రాజేశం గౌడ్,శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. నూతనంగా ఎస్సై బాధితులు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మెమెంటో అందచేసి శాలువ కప్పి సన్మానించారు , ఎస్.ఐ గణేష్ తో కొద్దిసేపు ముచ్చటించారు. న్యాయంను ఆశ్రయించి పోలీసు స్టేషన్ వచ్చిన భాధితులకు సత్వరమగ కేసులు విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు వీరితో పాటు .సన్మానించినవారిలో ,ప్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపురావు , మాజీ తెర్లుమద్ది సర్పంచ్ కృష్ణా పరిధిపేట్ వెంకటేష్ లు ఎస్ ఐ కి ,శుభాకాంక్షలు తెలిపారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు అందంచిన సీఆర్పీ




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 09 అక్షరం న్యూస్**

జులై మాసం లో వంద శాంతం పాఠశాలకు హాజరైన పెద్దపల్లి బాలికల ప్రభుత్వ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులకు పెద్దపల్లి క్లస్టర్ సీఆర్పీ బాలసాని వెంకటేశం పెన్నులను బహుమతి గా అందించారు ఈసందర్భంగా బాలసాని వెంకటేశం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువులో వెనకబాటు తనం చదువంటే భయం పోవాలంటే ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సాహించుటకు చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పీ వెంకటేశం ను అభినందించారు

# మీ సేవ కేంద్రం ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్ /ఆగస్ట్ -09(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో భాను భరత్ మీసేవ సెంటర్ ను ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు.రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . గ్రామ ప్రజలు ఇట్టి మీ సేవను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,గూడెం మాజీ వైస్ ఎంపీపీ చిట్టిని శ్రీనివాస్ రావు, మాజీ ఎంపిటిసి బొప్ప శ్రీధర్, మాజీ ఎంపీపీ శంకర్ , కాంగ్రెస్ పార్టీ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య,కాంగ్రెస్ నాయకులు రమేష్, గిరిధర్ రావు , లింగం, నరేష్ ,బట్టు భరత్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు...



# ప్రాచీన చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దం ఆదివాసీలు...

**అడవి బిడ్డలైన గిరిజనులు ప్రకృతి ప్రేమికులు...**
**సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం, నిష్కల్మషమైన జీవితాలకు సాక్షులు ఆదివాసులు...**
**బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసులే...**
**హక్కుల ఉల్లంఘనలో గిరిజన హక్కుల దినం...**
**పోడు భూముల పట్టాలకై ఉద్యమించుదాం...**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు9/అక్షరం న్యూస్...**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాంక్రియ తండాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బానోత్ వెంకన్న అధ్యక్షతన ఘనంగా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ మాట్లాడుతూ, ప్రపంచ ఆదివాసీల రక్షణ కోసం మొట్టమొదటిసారిగా జెనీవాలో 1982 ఆగస్టు 9న ప్రపంచ దేశాల వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని 170 దేశాల ప్రతినిధులతో ఐక్యరాజ్యసమితి నిర్వహించిందని దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్త ఆదివాసులపై సమగ్ర అధ్యయనం చేసిన ఐరాస ఆదివాసుల సమస్యలు అన్ని దేశాలలో ఒకే విధంగా ఉన్నాయని గుర్తించి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరపాలని నిర్ణయించిందని కానీ పాలక ప్రభుత్వాలు ఈ దినోత్సవాన్ని నిర్వహించడంలో ఆదివాసుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈశాన్య భారతంలో మధ్యభాగంలో సామ్రాజ్యవాద రూపంలో ఉన్న పాలకులు ఆదివాసీలపై యుద్ధం ప్రకటించారని భారత దేశ మూలవాసులైన ఆదివాసీలను అంతం అందించే చర్యలను మన ముందు జరుగుతున్న పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమని లక్షల కోట్ల విలువైన అడవి సంపద మీద కార్పోరేట్ల కన్ను పడ్డదని ఆదివాసీలను ఖాళీ చేయించే పని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనే ఒక నిర్దిష్టమైన రూపం తీసుకుందని అంతకు ముందు కూడా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రైవేటు సంస్థలు ఆదివాసీలను నిర్వాసి తులను విస్తాపితులను చేసి అక్కడ నుండి సంపదనం తరలించే పని చేశారని అయితే అది ఎంతో కొంత పరిమితులతో ఉండి మొత్తం అడవులన్నీ కొల్లగొట్టాలని గత 20 సంవత్సరాలు నుండి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసులకు జీవనాధారమైన పోడు భూములను ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఆక్రమణ కొనసాగిస్తూనే ఉన్న దీని వ్యతిరేకించిన ఆదివాసుల నుండి విప్లవకారుల పై ప్రభుత్వాలు దాడులు కొనసాగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మన చట్టాలకు తూట్లు పొడుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న ఆదివాసి వ్యతిరేక చర్యలు అన్నిటిని వ్యతిరేకించాలని మన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు రెడ్యానాయక్, పార్వతి, అశ్విని మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బురదమయంగా మారిన రోడ్డు నడవలేక అవస్థలు పడుతున్న ప్రజలు...

**తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలి...**

**సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన...**






**మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు9/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం,బంచరాయితండ లో బురదమయంగా మారిన రోడ్డును తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ, బంచ రాయి తండాలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు రోడ్డు బురదమయంగా మారిందని,లిఫ్ట్ వద్దకు, చుట్టు పక్కల ఉన్న పొలాలు, చేల వద్దకు వెళ్లాల్సిన రైతులు బురదరోడ్డుపై నడవలేని పరిస్థితిలో ఉన్నారని,బురదలో నడవాలంటే నరకాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బంచరాయి తండా నుంచి లిఫ్ట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎన్డీఎఫ్ నిధు లు రూ.80 లక్షలు మంజూరు చేశారని,2023 అక్టోబర్ 4న అప్పటి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని,అప్పటి నుంచి నేటి వరకు లిఫ్టు వెళ్లే మార్గంలో పనులు పూర్తి కాలేదని,దీంతో రైతులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధారంగా అక్కడి రైతులు పంటలను సాగు చేస్తున్నారని,వర్షాకాలం కావడం, ఇటీవల వరుసగా వర్షాలు కురుస్తుండడం తో రోడ్డంతా బురదమయంగా మారిపోయింది,సకాలంలో పూర్తి కావాల్సిన పనులు పెండింగ్లో పడిపోవడంతో అధికారులు పట్టించుకున్న పాపనపోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టి త్వరితగతిన పనులు పూర్తి చేసి రైతుల బాధలు తీర్చాలని కోరారు. అనేక అవస్థలు పడుతూ నడుస్తున్న గ్రామ ప్రజలు మోకాలబంటి బురదలో నడుచుకుంటూ పోవడం ఒక నరక యాతన అనుభవిస్తున్న తీరు. ఈ బురదలో ప్రతి రోజు నడవడం వలన అనారోగ్య పాలు అవుతున్నారని,నిరుపేదలు రెక్కాడితే డొక్కాడే పరిస్థితిలో బురదలో నుండి నడవడం మూలాన సీసా ముక్కలు ముళ్ళు గుచ్చుకోవడం బురదలో విష పురుగులు కాట్లు కాటు వేయడంతో ఆసుపత్రి పలావుతున్నారు. 80 వేల లక్షల రూపాయలతో కూడిన రోడ్డు 10 నెలలు కావస్తున్న గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తమ నిరసన తెలుపుతూ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి రోడ్డు పనులను చేపట్టే విధంగా చర్యలు గైకొనాలని బంచరాయితండ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కోరారు. లేనియెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నత అధికారుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ కే బాబన్న, అరుణోదయ నాయకులు పాపన్న, పి డి ఎస్ యు నాయకులు బానోత్ దేవేందర్, వెంకన్న, సునీత, బీక్కు, అనుసూర్య, పార్వతి, కమ్లి, బుజ్జి, అచ్చాలి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణతోనే వ్యాధులను అరికట్టవచ్చు

**ప్రతి శుక్రవారం డ్రైడే పాటిద్దాం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీరాములు**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9 అక్షరం న్యూస్**

దోమలను పూర్తిగా నివారించడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీరాములు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆదేశానుసారం డాక్టర్ శ్రీరాములు ప్రోగ్రాం ఆఫీసర్ (కీటక జనిత వ్యాధుల కార్యక్రమం)చే జిల్లా లోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల పరిధిలో పనిచేయుచున్న బ్రీడింగ్ చెక్కర్స్ కు సమావేశం నిర్వహించి వారు చేసే కార్యక్రమాలను సమీక్షించి డెంగ్యూ వ్యాధి మరియు దోమల ద్వారా వ్యాప్తి చెందే ఇతర వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారము రోజుకు 100 నివాసములను సందర్శించి అక్కడ దోమల యొక్క బ్రీడింగ్ ఉంటే వాటిని నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొబ్బరి చిప్పలు, సీసాలు, టైర్స్, డ్రమ్ములు ఇతర నీటిని నిలవలను తనిఖీ చేసి దోమల యొక్క బ్రీడింగ్ ఉన్నదా అనేది చెక్ చేయాలి అని వీరికి తెలియజేశారు. బ్రీడింగ్ ఉన్న యెడల ఆ కంటైనర్ లలోని నీటిని తొలగించాలని అందుకు ఆ ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలి అన్నారు. ఆ నీటిని తొలగించలేని పరిస్థితిలో వాటిలో ఆయిల్ బాల్స్ కానీ, వేస్టేజ్ ఆయిల్ కానీ, ఆంటీ లార్వెల్ మందులను గాని పిచికారి చేయడం లాంటివి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అదేవిధంగా డెంగ్యూ వ్యాధి సోకకుండా ఉండుటకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించినట్లు వారికి తెలియజేయాలి అని అన్నారు. దోమల సాంద్రత తగ్గించుకొని వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, నరేష్ ఎపిడమియలోజిస్ట్ మరియు బ్రీడింగ్ చెక్కర్స్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -09 అక్షరం న్యూస్**



జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ %డ%బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా ఆగస్టు 12 నాటికి అందజేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు ఆగస్టు 12 లోపు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్.డి.ఓ బి.గంగయ్య, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# మైదాన ప్రాంత ఆదివాసీలకు ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలి

**పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి**

**తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్.**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 09 అక్షరం న్యూస్**

మైదాన ప్రాంత ఆదివాసీలకు ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగ్రాల రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు స్థానిక పెద్దపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకున్నారు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గుగ్రాల రవీందర్ మాట్లాడుతూ 1982 లో ఐక్యరాజ్య సమితి ఆదివాసీ జీవన విధానం సంస్కృతి సంప్రదాయం భిన్నంగా ఉంటాయని గమనించి కొన్ని వర్కింగ్ గ్రూప్స్ కలిసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు ప్రభుత్వలు మారినా కూడా ఒక్క ప్రభుత్వం పటించుకోలేదని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించడం చారిత్రాత్మకమని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు వర్గీకరణ అంశాన్ని వేగవంతం చేయాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించాలని నిరుపేద ఆదివాసీ కుటుంబాలకు గృహ నిర్మాణం చేపట్టాలని ఆదివాసీ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు వారికి మెరుగైన విద్యా వైద్యం కల్పించాలన్నారు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్రం కళ్యాణ్ తొడసం తిరుపతి సోయం రమేష్ సోయం శ్రీనివాస్ సోయం సమ్మయ్య హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ సుదర్శన్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేటలో వైద్యశిబిరం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం బేగంపేటలోని గొల్లవాడ ప్రజలు కీళ్ళనొప్పులతో కూడిన జ్వరాలతో బాధపడుతుండగా గ్రామస్తుడు దాసరి శివ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో శుక్రవారం బేగంపేటలోని గొల్లవాడలో అధికారులు వైద్యశిభిరం నిర్వహించి రక్త పరీక్షలు చేసి బాధితులకు మాత్రలు అందజేశారు.

# పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఆగస్టు 9 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మండల కేంద్రంలోని సోమవరం గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం చార్లెట్స్ ఫౌండేషన్ శేఖర్ ఆధ్వర్యంలో 100 మంది పిల్లలకు నోటుబుక్స్, పెన్స్, బిస్కట్స్ స్థానిక ఎస్సై రవీందర్ పంపిణి చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుపాల్గొనడమైనది

# ఆశాలపై అధికారుల అజమాయిషి...

సూర్యాపేట/నేరేడుచర్ల/ఆగస్టు 9 (అక్షరం న్యూస్):- నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పై అధికారుల వేధింపులు నశించాలంటూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు తులసి మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి షంషీర్ నగర్లో యూ పి హెచ్ పి సూపర్వైజర్ మధు ఆశా వర్కర్ సమ్మక్క ను అసభ్య పదజాలంతో దూషించి, వేధింపులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారి వేధింపులతో ఆశా వర్కర్ బీపీ పెరిగి సొమ్మసిల్లి కింద పడిపోయిందని అన్నారు.ఆశాలను అధికారులు కించపరిచే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో అన్నిచోట్ల ఆశా వర్కర్లు అధికారుల వేధింపులకు గురవుతున్నారని చెప్పారు.ఆశాలను వేధింపులకు గురి చేసిన సూపర్వైజర్ ను విధుల నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఆశాలకు జరుగుతున్న వేధింపులకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు రక్షణగా ఉంటూ నిరంతరం శ్రమిస్తున్న ఆశా వర్కర్లను వేధించడం సరికాదన్నారు.ఆశా వర్కర్లకు సిఐటియు నిరంతరం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంజుల,స్వర్ణలత, స్వప్న,మంజుల,లక్ష్మి,జ్యోతి, ధనలక్ష్మి, పాల్గొన్నారు.



# సాయినాధుని ఆలయంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు...!

**శ్రావణ మొదటి శుక్రవారం రోజున భక్తులతో కిక్కిరిసిన సాయిబాబా ఆలయం.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 09 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శ్రీ శిరిడి సాయిబాబా ఆలయఆవరణలో శుక్రవారం రోజున నాగుల పంచమి సందర్భంగా అశేషంగా మహిళా మణులు హాజరై నాగుల పంచమి పూజలు ఘనంగా నిర్వహించారు. కుటుంబము పాడిపంటలు వృత్తులు చల్లగా ఉండాలని ఆ శేష సాయిని కొలవడం నారీమణులకు ఆచారం.అలాగే సంతానం కాని వారు మరియు ఆరోగ్యం బాగా లేని వారు కూడా మొక్కి చక్కని సంతానం ఆరోగ్యం పొందడం సర్వసాధారణం. ఇట్టి కార్యక్రమంలో శ్రీ సాయిబాబా సేవా సంస్థ అధ్యక్షులు. వారాల దేవయ్య, తో పాటు సభ్యులు కూర రమేష్, కోనమ్మ గారి నాగరాజు, బండారి కుమార్, తౌగరి.వెంకటేష్, ఎంబేరి నరసయ్య, రాజేందర్, భక్తులకు ఏర్పాట్లు సౌకర్యాలు చూడడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాల్గొని ప్రశాంతంగా పూజలు నిర్వహించుకున్న మహిళా మణులకు శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థాన్ ట్రస్ట్ అధ్యక్షులు వారాల దేవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆషాడ వన మహోత్సవం

**బోనమెత్తిన మహిళా మనులు...**

**సూర్యాపేట/ నేరేడుచర్ల/ ఆగస్టు 9 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం వన మహోత్సవం, బోనాలు ఘనంగా జరుపుకున్నారు.ఆషాఢం అంటేనే బోనాలు,బోనాలు అంటేనే ఆషాడం.ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ జరుపుటకు శ్రావణం దాదాపు నెల రోజుల పాటు తెలంగాణలోని పల్లెలు మారుమోగుతాయి.ఆషాఢ మాసానికి తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయలకు విడదీయరాని అనుబంధం శతాబ్దాలుగా పెనవేసుకుని విరాజిల్లుతుంది. సంవత్సరమంతా వచ్చే పండగలు ఒక ఎత్తయితే, ఆషాడమాసంలో జరుపుకునే బోనాల పండుగ మరో ఎత్తు. ఆట పాటలు,పూనకాలు, విన్యాసాలతో ఊరువాడ ఎకమౌవుతుంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ బోనం ఖండాంతరాలు దాటి ప్రపంచవ్యాప్తంగా దేదీప్యమానంగా విరజిల్లుతుంది.పట్టణ ప్రజలు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు పట్టు వస్త్రాలు మొక్కులు సమర్పించి అమ్మవారి కృప కు పాత్రులు కావాల్సిందిగా ఆలయాల కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు సూచించారు.



# నాగేపల్లిలో సింగరేణి సోలార్ లైట్ల బిగింపు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం నాగేపల్లి లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ లైట్లను శుక్రవారం యాజమాన్యం బిగించింది. ఓసీపీ-1 ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా రెమిడేషన్ ప్లాన్ కింద ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు, ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్, రెమిడేషన్ ప్లాన్ చైర్మన్ నలజాల రాధాకృష్ణ సోలార్ లైట్లను మంజూరు చేశారు. గ్రామంలో వివిధ దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, క్రీడా ప్రాంగణం, స్మశాన వాటిక, పీరీల మసీదు, కార్యాలయాల వద్ద, వీటిని బిగించారు. సింగరేణి యజమాన్యంకు తాజా మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్, మాజీ వార్డు సభ్యులు ఎర్రం శంకర్, నాయకులు కొండవేనా ప్రభాకర్, చింత మహేందర్, ఎర్రం సోంశంకర్, కారుపాకల బాలయ్య, దొమ్మటి కిరణ్, మొల్లు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# రామగిరి మండలంలో నాగుల పంచమివేడుకలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటనరీ కాలనీ కోదండ రామాలయంలో నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం అధిక సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాము పుట్టలో పాలు పోసి పండగ చేసుకున్నారు. ఒకరికి ఒకరు పసుపు కుంకుమ పెట్టుకున్నారు. హిందువులలో ఇది సనాతన ధర్మంగా వస్తున్న నాగ పంచమి కార్యక్రమం ఆరాధ్య దైవమైన నాగమణి పూజించడం పాలు పోయడం ఆనవాయితీగా వస్తుంది మహిళలకు పెళ్లి కానిచో మరియు పిల్లలు కానిచో వారికి ఉన్న దోషాలు తొలగిపోవాలని ఈ యొక్క నాగ పంచమి రోజు పాలు పోస్తే పిల్లాపాపలతో కుటుంబాలు బాగుంటాయని గ్రహ పీడలు తొలుగుతాయని మహిళలందరూ పెద్ద సంఖ్యలో పూజలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రామగిరి మండల బిజెపి అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ రాధిక, మాజీ జడ్పిటిసి సభ్యురాలు మాదరబోయిన శారద, ఆరు యాదవ్. లక్ష్మి సుప్రియ సుజాత అయ్యగారు ధీరజ్ కృష్ణ పాల్గొన్నారు.



# సుంకిశాలపై క్షమాపణ చెప్పాల్సిన కేటీఆర్ ఎదురుదాడి చేయడం సరికాదు...

**బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యత పై విచారణ చేపడతాం...**
**ప్రాజెక్టుల రీ డిజైన్ పేరిట ప్రభుత్వ ఖజానాన ం దోపిడి చేసిన బిఆర్ఎస్ పాలకులు**
**రూ.75 కోట్లతో రాజీవ్ లింకు కెనాల్ ను మూడు నెలల్లో పూర్తి చేసి లక్షన్నర ఎకరాలకు సాగునీరుస్తున్నాం ...**
**ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేస్తాం.**
**వైరా పట్టణంలో ఆగస్టు 15న రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రాజీవ్ లింకు కెనాల్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం సభ**
**ఆగస్టు 15 వైరా లో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలి ....**
**వైరా, స్నానాల లక్ష్మీపురం లో 100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరిగిన సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోవడంపై జరిగిన పొరపాటును ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆ నెపం నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురు దాడి చేయడాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా తప్పుపట్టారు. సుంకిశాలా ఘటన చూసిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కృష్ణ నదిపై నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యత పై విచారణ చేయించాలని భావిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం, సుంకిశాల ప్రాజెక్టుల్లో.... నీళ్లు రాకుండానే కాళేశ్వరం కుంగిపోగా, నీళ్లు వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టు మునుగడానికి గత పాలకుల అవినీతి పాపమేనని అన్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ డెత్ స్టోరేజ్ వద్ద నిర్మించే ప్రాజెక్టుకు నీళ్లు రాకుంటే మరేం వస్తాయో కేటీఆర్ చెప్పాలన్నారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కట్టింది మీ ప్రభుత్వ హయాంలో కాదా? నాణ్యతగా నిర్మాణం జరిగితే ఈ పరిస్థితి ఎందుకు వస్తుందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు అక్కడ కట్టడం సరికాదని కాంగ్రెస్ ముందే చెప్పిన వినకుండా కెసిఆర్ సొంత నిర్ణయం తీసుకొని కట్టడం వల్లే మేడిగడ్డ కుంగి పోయిందన్నారు.

ఇంజనీర్లు చేయాల్సిన పని ఇంజనీర్లు చేయాలి. కానీ, ఇంజనీర్లు చేయాల్సిన పనిని కేసీఆర్ చేయడం వలనే మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని డ్యామ్ సేఫ్టీ అధికారులు సైతం ధ్రువీకరించారని వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైన ప్రాజెక్టుల నాణ్యత లోపాలు, అవినీతి ఎప్పుడు బయటపెట్టాలని చూసే మా ప్రభుత్వం సుంకిశాలా ఘటనను ఎందుకు దాచిపెడుతుందని కేటీఆర్ ను ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులను అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరిట ప్రభుత్వ ఖజానాను దోపిడి చేసి ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం రూ. 1450 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ ప్రాజెక్టుగా పేరు మార్చి రూ. 23 వేల కోట్లకు అంచనాలు పెంచి సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి ఒక ఎకరానికి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. హైదరాబాద్ సరూర్నగర్



లో జరిగిన బహిరంగ సభలో సీతారామ ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సైతం ప్రస్తావించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామ ప్రాజెక్టు పై పెట్టిన ఖర్చు వృధా కాకుండా ఉండడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు వచ్చినప్పుడు ఇంజనీర్లతో సమీక్షించి రాజీవ్ గాంధీ లింకు కెనాల్ ను ప్రతిపాదించామన్నారు. కేవలం 75 కోట్ల రూపాయలు తో రాజీవ్ లింకు కెనాల్ ద్వారా ఒక లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమానికి ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. కేవలం మూడు నెలల్లోనే రాజీవ్ లింకు కెనాల్ కాలువను పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు.

**ఆగస్టు 15న రుణమాఫీ సభకు వైరాకు సీఎం..**

ఆగస్టు 15 నాడు రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని ప్రజా ప్రభుత్వం ఖమ్మం జిల్లా వైరా వేదిక సాక్షిగా అమలు చేయనున్న నేపథ్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, అందుబాటులో ఉండే ఎమ్మెల్యేలు హాజరవుతారని వెల్లడించారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేస్తామన్న మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన రోజున రైతులను రుణ విముక్తులను చేసే ఉన్నతమైన కార్యక్రమాన్ని ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు విడతల్లో 16 లక్షల 29 వేల కుటుంబాలకు లక్షన్నర రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడానికి వారి ఖాతాల్లో 12,298 కోట్ల రూపాయలను జమ చేశామన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలకు ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తామని చేసిన సవాలు కు అనుగుణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్కనైనా నేను పైసా పైసా పోగుచేసి రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు.

గత జులై 15న రైతు రుణమాఫీ జీవోను విడుదల చేసి 18న మొదటి విడత రుణమాఫీ లక్ష రూపాయల వరకు అమలు చేశామన్నారు మొదటి విడతలో 11 లక్షల 50 వేల రైతుల ఖాతాల్లో 6989 కోట్ల రూపాయలు జమ చేశామని, పది లక్షల 84 వేల మంది రైతు కుటుంబాలకు లబ్ది జరిగిందన్నారు. గత జులై లోనే అమలు చేసిన రెండో విడతలో 5,45,47 రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ అమలు చేయడానికి వారి ఖాతాల్లో 6,190.02 కోట్ల రూపాయలు నేరుగా జమ చేశామన్నారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని పదేళ్లు అధికారంలో ఉండి రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ పాలకులు రైతు పక్షపాతిమ అంటూ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. నవ్వుతూ నా భవిష్యత్తు అన్నట్టుగా తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నటి లేని విధంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం తొలిసారిగా వ్యవసాయ శాఖకు 72 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. అదేవిధంగా 1540 కోట్ల రూపాయలు రైతు బీమా ప్రీమియం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించిందన్నారు. పది సంవత్సరాల్లో ఎన్నడు కూడా పంట నష్టపరిహారం ఇవ్వకుండా రైతులకు పంట బీమా చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అధికారం లోకి రాగానే వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని రైతులను కాపాడుకోవాలని ప్రజా ప్రభుత్వం పంటల బీమా కొరకు ఈ బడ్జెట్లో 1350 కోట్లు రూపాయలు కేటాయించిందని వివరించారు.

# కలలు కనండి...సాకారం చేసుకోండి



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 9 అక్షరం న్యూస్:**

మండలంలో జడ్పీ హైస్కూల్లో 2023–24 విద్యా సంవత్సరంలో ప్రథమ ద్వితీయ మార్కుల పొందిన 8 9 10 తరగతిలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న 1976–77 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు కాల్వ శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో 2023 24 విద్యా సంవత్సరంలో ప్రథమ ద్వితీయ స్థానంలో మార్కులు పొందిన 8 9 10 తరగతిల విద్యార్థులకు 1976 77 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ సందర్భంగా ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ హెచ్ఎం రావికంటి హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకోవాలని సూచించారు. ఈనాడు విద్యార్థి లోకం సెల్ఫోన్లో తమ భవిష్యత్తును బంధీ చేసుకుంటున్నారని భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందాలంటే చెడు వ్యసనాలను దూరం పెట్టి పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను ఆశయాలను నెరవేర్చి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరికీ స్వీట్స్ స్నాక్స్ పంచిపెట్టారు. పదవ తరగతి లో ప్రథమ మార్కులు పొందిన అనూషకు ద్వితీయ స్థానం మార్కులు పొందిన కె కృష్ణకు 9వ తరగతిలో ప్రథమ జస్వంత్ సెకండ్ ఈ అభినవ్ 8వ తరగతిలో ప్రథమ ఏ వర్షిత్ ద్వితీయ ఈ మనీష్ నాగ్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సునీత మాట్లాడుతూ 1976 77 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి వివిధ స్థాయిలో ఉద్యోగాలు పొంది రిటైర్మెంట్ అయిన పెద్దప కూడా పాఠశాలను మర్చిపోకుండా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది నగదు ప్రోత్సాహ కాలను అందిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందిస్తూ కృతజ్ఞతా వందనాలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీత

పూర్వ విద్యార్థులు నార్ల వెంకన్న రావికంటి హరిప్రసాద్ కట్టుకూరి సత్యనారాయణ రెడ్డి వెనిశెట్టి రాజ మల్లయ్య కేతుపల్లి మాధవరెడ్డి ఉపాధ్యాయులు రాజమౌళి వెంకటస్వామి జ్యోత్స్న పద్మ శ్రీనివాస్ పురుషోత్తం ఏసు వెంకటేష్ రవికుమార్ సత్య ప్రకాష్ లు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలను సన్మానం చేసిన జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవినాయక్ ఆధ్వర్యంలో రంగం బంజర గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దశరథ నాయక్ మాట్లాడుతూ ముందుగా ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత మొన్న జరిగిన స్పోర్ట్స్ స్కూల్ గేమ్ లో గిరిజన ముద్దుబిడ్డలు ధర్మసోత్. సైదా తిరుపతమ్మ దంపతుల కుమార్తె ధర్మసోత్ అనుశ్రీ నాలుగవ తరగతి, మల్సూర్ తండా కు చెందిన గుగులోతు నాగరాజు నాగమణి దంపతుల కుమారుడు ఉత్తేజ్ నాయక్ నాలుగవ తరగతి చదువుతున్నారు. స్పోర్ట్స్ స్కూల్ హకింపేటలో సీటు సాధించినందుకు ఎల్ హెచ్ పి ఎస్ బృందంతో గిరిజన బిడ్డలకు శాలువాతో సత్కరించెను దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూలు మూడే ఉన్నాయి. హైదరాబాద్, కరీంనగర్, అదిలాబాద్ ఈ మూడు స్కూల్లో హైదరాబాద్ హకీంపేటలో గిరిజన బిడ్డలు సీటు సాధించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇలానే గేమ్స్ ఆడి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గుగులోతు కృష్ణ నాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు. బానోత్. నందు నాయక్, సైదా నాయక్, నాగేశ్వరావు నాయక్, శిల్పా, సింధు, తదితరులు పాల్గొన్నారు.



## రంగారావుకు నివాళులర్పించిన..సిపిఎం మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం మల్లారం గ్రామం సిపిఎం సానుభూతిపరుడు అద్దంకి రంగారావు శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు రంగారావు మృతదేహం పై జెండా కప్పి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారావు తన చిన్ననాటి నుండి ఎర్ర జెండా అభివృద్ధి కోసం పని చేశారని వార్డ్ మెంబర్ గా పనిచేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తన వంతు కృషి చేశారని తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పనిచేసి ధన్యజీవి అయ్యారని అన్నారు. రంగారావు కుటుంబానికి సిపిఎం సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో మేడి కృష్ణయ్య, మేడి కాటయ్య, ధారావతు రమణ, వేల్పుల కృష్ణ, అద్దంకి అర్జున్ రావు, అద్దంకి నాగభూషణం, అద్దంకి రవి, మేడి కాంతయ్య, అద్దంకి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ సీఐ



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 9 :**

ఇటీవల జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయనికి వెళ్లి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రేషన్ కార్డులుఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు వెంటనే ఇవ్వాలి..

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ..**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. తల్లాడ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు ఏ విధమైన ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులు గురి చేసిందని అట్టి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమల కోసం వేయి కళ్లతో ప్రజలు ఎదురుచూస్తున్నారని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా ముఖ్యంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు తోపాటు ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలనలో ప్రజా సమస్యలు ఒకటొకటిగా అమలు చేస్తూ ప్రజల మనలను పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కూడా అమలు చేసి ప్రజలకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, సిపిఐ కల్లూరు మండల కార్యదర్శి ధర్మాలు దయాకర్ రావు, మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ బి, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు సిలకా శివ తదితరులు పాల్గొన్నారు.

## బురదమయంగా బిల్లుపాడు అంగన్ వాడి సెంటర్..

**ఇబ్బందులు పడుతున్న చిన్నారులు..**





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ శిథిలావస్థలో ఉండటంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సెంటర్లో వర్షపు నీరు ఉండటం వల్ల చిన్నారులు అనేక అవస్థలు పడుతున్నారు. వర్షపు నీరు ఆవరణ నిండా ఉండటంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ వర్షపు నీళ్లల్లో దోమలు, ఈగలు వృద్ధి చెంది పిల్లలు రోగాలు బడిన పడే అవకాశాలు ఉన్నాయి. ఈ అంగన్వాడి కేంద్రంలో తగు ఏర్పాట్లు చేసి చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. చిన్నారులు నిత్యం రావాలన్నా పోవాలన్న ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యార్థులు ఈ సెంటర్లోనే ఉండాల్సిన పరిస్థితులు ఉంటున్నాయని, దీంతో దోమలు ఉండటం వల్ల రోగాల బారిన పడే అవకాశం ఉందని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్వాడీ సెంటర్లో వర్షపు నీరు నిల్వ లేకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఆగస్టు 9 :**

64 వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారంమండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లురి పృథ్వీ రాజ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృద్వి రాజ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి యువకులు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పుల్ల విక్రం, వడ్డేపల్లి జానీ,వరుణ్,బాలు, మహేష్, శేఖర్ తో పాటు వివిధ గ్రామాలకు చెందినయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు యూత్ నాయకులు పాల్గోన్నారు.



# తల్లాడలో పారిశుద్ధ్య చెత్తను, వ్యర్థాలను చెరువులో వేస్తున్న పంచాయతీ సిబ్బంది..

ఇంత జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తల్లాడ అధికారులు..
రోగాలు బారిన పడుతున్న తల్లాడ ప్రజలు..





ఈ చెత్త వ్యర్థాలను చెరువులో పోయటం వల్ల చేపలు తిని మృతి చెందటంతో పాటు ప్రజలు కూడా ఆ





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

లక్షలాధి రూపాయలను వెచ్చించి డంపింగ్ యార్డ్ ను తల్లాడ మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించారు. తల్లాడ పంచాయతీలో ఉన్న చెత్తాచెదారాన్ని తీసుకెల్లి ఆ డంపింగ్ యార్డులో డంపు చేసి ఆ వ్యర్థాలను వేసేందుకు గత ప్రభుత్వం డంపింగ్ యార్డును నిర్మించారు. కానీ తల్లాడ అధికారులు ఆ డంపింగ్ యార్డ్ ను వాడుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలే సీజనల్ కాలం కావడంతో తల్లాడ పంచాయతీలో ఉన్న వ్యర్థాలను తల్లాడ పంచాయతి సిబ్బంది ట్రాక్టర్ ద్వారా తీసుకొచ్చి తల్లాడ ఈదుళ్ళ చెరువులోని గట్టుపక్కన వేస్తున్నారు. చెరువు పక్కన ఐదారు కుప్పలు వేసి నిప్పు పెట్టి వదిలేసి వెళ్తున్నారు. దీంతో ఈ రహదారిపై వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొగతో పాటు కాలుష్య నివారణలో భాగంగా పొగ తేల్చడం వల్ల ఊపిరితిత్తులు అనారోగ్యాల గురి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అదేవిధంగా చేపల తినడం వల్ల క్యాన్సర్ లాంటి భయంకరమైన వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. అన్నారుగూడెం రోడ్లు డంపింగ్ యార్డ్ ఉంటే వాటిలో వేయకుండా ఈ చెత్తాచెదారాన్ని ఈ చెరువులో వేస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నల్లో జరుగుతున్నప్పటికీ తల్లాడ అధికారులు పట్టించుకోడం లేదు. ఈ చెరువు పక్కన తాగునీరు బోరు ఉన్నప్పటికీ చెత్తాచెదారాన్ని అక్కడే వేస్తున్నారు. దీంతో తాగునీరు తాగాలంటేనే ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంత రైతులు అనేకసార్లు పంచాయతీ సిబ్బందికి చెప్పినప్పటికీ వారు పెడచెవిన పెడుతున్నారని ఆరోపించారు. తాగునీరు దగ్గర రైతులు భోజనం చేయాలంటున్న అవస్థలు పడుతున్నారని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు మేల్కొనాలని, జిల్లా ఉన్నతాధికారులు తల్లాడ అధికారులపై దృష్టి పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా అధికారులతో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి సమీక్ష





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 9 :**

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణమాఫీలో పలు కారణాలతో చెల్లింపులు జరుగని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో శాసనసభ్యులు కడియం శ్రీహరి బ్యాంక్ అధికారులు జిల్లా అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షత నసమీక్షించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూమూడో విడత రుణమాఫీ లోపే సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, చెరువులోని శిఖం భూములకు కూడా బౌండరీలు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించ తలపెట్టినందున అధికారులు అందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భవనాలకు స్థలాలను కేటాయింపు చేయాలన్నారు.

స్టేషన్ ఘనాపూర్ మండల కేంద్రంలో పార్కు మోడల్ మార్కెట్ నిర్మాణాలకు స్థలం కేటాయించాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న భూముల సమస్యలను కూడా పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు,నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు, రైతులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివి..

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**
**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వెంకటరెడ్డి సంతాప సభ...**
**సీనియర్ జర్నలిస్ట్ వెంకటరెడ్డి మృతికి టీజేఎఫ్ ఘన నివాళి...**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా పనిచేసిన ఏలేటి వెంకట్ రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శుక్రవారం టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా వెంకటరెడ్డి టీజేఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఇళ్ల స్థలాలు వచ్చే సమయంలో వెంకట్ రెడ్డి మృతి చెందటం బాధాకరమన్నారు. జర్నలిస్టు వెంకటరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం, ఇతర సాయాలు అందించేందుకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు విజేత, టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, జానీ పాషా, యలమందల జగదీష్, నరేందర్, ఈశ్వరి, భారతి, కొరకొప్పుల రాంబాబు, కరీష అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్ రెడ్డి పానకాలరావు, రమేష్, వెంకటకృష్ణ, రోసిరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, సాయి, హుస్సేన్, వెంకటాద్రి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, యాదగిరి, కుమార్, రవి, వెంకటేష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలనురద్దు చేయాలి - తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీసు ఇన్ చార్జ్ తుంబూరు దయకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ హెచ్ 16 ఐఎన్టీయూసీలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ , నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ బోనకల్ అడ్డా డ్రైవర్లు చేరడం జరిగింది. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు చట్టాలుగా మార్చడం సరికాదని అన్నారు. కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తార్ మియా , ప్రధాన కార్యదర్శులు బొడ్డు సైదులు, తోట సైదులు ,ఉపాధ్యక్షులు మధు గౌడ్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు జానీ, కుక్కల రామకృష్ణ, సహయ కార్యదర్శి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం బీఆర్ఎస్ కు మరో ఎదురుదెబ్బ"

**బీఆర్ఎస్ కీలక నాయకులు కేకే పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.09/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీఆర్ఎస్ కీలక నాయకుడు కనుకుంట్ల శ్రీనివాస్ ( కేకే) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న కనుకుంట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలిందని టాక్. జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కనుకుంట్ల శ్రీనివాస్ తో పాటు ఆయన అనుచరులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ మోరే రూప, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, పోస్ట్ ఆఫీస్ వాసు, మాజీ బీఆర్ ఎస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గాయత్రి, బొల్లోజు మోహనా చారి, మున్నా, ఈశ్వర్ , కూసన సంధ్య, కనుకుంట్ల మల్లేశ్వరి, గుడివాడ రాము, ఆదిలక్ష్మి, సంగీత్, చింటూ, త్రిమూర్తులు, కనుకుంట్ల కిరణ్ తదితరులు ఉన్నారు.



# మానవతను చాటుకున్న డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ..

శ్రీరక్ష యాజమాన్యానికి జర్నలిస్టుల కృతజ్ఞతలు..



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మంలోని శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు ఏలేటి వెంకటరెడ్డి గత ఐదు రోజుల క్రితం ఖమ్మం రూరల్ మండలం జాన్ బాద్ తండా లో తన భూమిని అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్నఅనే వ్యక్తి కబ్జా చేశాడనే మనస్థాపంతో పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. గత నాలుగు రోజులపాటు ఖమ్మంలోని శ్రీరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకటరెడ్డి మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవి) అండగా నిలబడి సహృదయాన్ని చాటుకున్నారు. నాలుగు రోజులు వైద్య సేవలు అందించిన నేపథ్యంలో కేవలం ఫార్మసి బిల్లుమినహా .మిగతా ఖర్చుల మొత్తాన్ని ఉదారతతో పూర్తిగా మాఫీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ను ఖమ్మం జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లును కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టి యు డబ్ల్యూ జె (టీ జెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వెంకటరెడ్డి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# వాయినాడ్ వరద బాధితులకు డివైయఫ్ఐ విరాళాల సేకరణ..

ప్రజలందరూ సహకారం అందించండి..
డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపు...

**ఖమ్మం/వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

కేరళ వాయినాడ్ వరద బాధితులకు ప్రత్యక్షంగా అండగా డివైయఫ్ఐ అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నదని, వరద బాధితులకు డివైయఫ్ఐ విరాళాల సేకరణకు ప్రజలందరూ సహకారం అందించి సహకరించాలని డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా డివైయఫ్ఐ విరాళాల సేకరణ కార్యక్రమాలలో భాగంగా వైరాలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విరాళాలు అడిగిన వెంటనే ఇచ్చిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు బాధితులను ప్రజలందరూ కలిసి సహకరించాలని కోరారు. మనం చేసే సహాయం కొంతైనా, అందరం కలిస్తే అది కొండంత అవుతుందని సందర్భంగా అన్నారు. అందుకే చిన్న, చిన్న సహాయాలు చేసి మానవత్వం చాటుకోవాలని అన్నారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వాయునాడ్ వరద బాధితులు విరాళాలు చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సుజాత, గోపి, నరేష్, సురేష్,
ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేస్తూ నిరసన ...



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

ఐఎఫ్టియు తల్లాడ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య ఖమ్మం జిల్లా నాయకులు ఒకనాడు స్వతంత్ర ఉద్యమంలో భారతదేశం నుండి బ్రిటిష్ సామ్రాజవాదులు వెళ్లిపోవాలని పోరాడి సాధించుకున్న స్వతంత్ర దేశంలో నేడు అనేక సామ్రాజ్యవాద దేశాలైన అమెరికా. బ్రిటన్. జపాన్. తదితర దేశా లు భారతదేశంలోని వనరులను పెట్టుబడుల పేరుతో దోచుకుపోవటం అన్యాయమని కార్మిక వర్గం రైతులు.వ్యవసాయ కూలీలు పేదలు వ్యతిరేకిస్తు పోరాడాలని అన్నారు. తల్లాడ బస్ సెంటర్లో కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు నాగన్న, కిషోర్, ఆనందరావు, చంటి, అనిల్, ఉపేంద్ర, నరసింహారావు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం..

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి










**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**
కొత్తగూడెం : రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి పాల్గొన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సుమారు కోటి 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు. అటవీశాఖ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా లక్ష్మీదేవి పల్లి మండలం చాటకొండ బీట్ లో స్వచ్ఛతనం - పచ్చదనం ముగింపు లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలను అందరూ సాధించాలని సూచించారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరూ చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీ శాఖ అధికారులు జామాయిల్ పెంపకం తదితర పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తానని తెలిపారు. పాల్వంచ మండలంలో సుమారు 50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియా లో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడాకారులతో మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలోమొక్కను నాటారు. జిల్లా ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ వారు 6,00,000 రూపాయల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి వివిధ ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది అని అన్నారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పడం మిని ఇండస్ట్రీయల్ పార్క్, వడ్డీ రుణాలు, లోన్స్, మరియు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయుట ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్క చెల్లెమ్మలందరు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. కొత్తగూడెం లో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘ సభ్యులు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో కుంకుమ పూజలు..







**ఖమ్మం/ వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**
వైరా లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు పర్యవేక్షణలో వాసవి కిట్టి పార్టీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. వైరాలోని వేద పాఠశాల ప్రాంగణంలో సత్య సాయి వైరా సమితి ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతములు కుంకుమ పూజలు నిర్వహించారు గోకులంలో గోపూజ గోసేవ నిర్వహించారు వాసవి కిట్టి పార్టీ సత్యసాయి వైరా సమితి వారు మహిళలకు పూజా సామాగ్రిని అందించారు పూజా కార్యక్రమం అనంతరం హాజరైన మహిళలందరికీ తీర్థ ప్రసాదములు అందించారు. వాసవి కిట్టి పార్టీ కొదుమూరు భాగ్యలక్ష్మి బొగ్గవరపు సునీత మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి మంజుల రాయపూడి రజని రంగా వాసవి మాదినేని
సునీత కొప్పురావూరి ఝాన్సీ వేద పాఠశాలలో మాదినేని నాగ రాణి హనుమాయమ్మ తదితరులు పాల్గొని కుంకుమ పూజల సామాగ్రి ని అందజేసి పర్యవేక్షించారు.

# మైనారిటీ స్టేటస్ సర్టిఫికేట్ కు దరఖాస్తు చేసుకోండి

**-స్టేటస్ సర్టిఫికెట్ లు పొందేందుకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి**
**-జిల్లా మైనారిటీ అధ్యక్షులు యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.09/ అక్షరం న్యూస్ :**
నీట్-2024 కౌన్సెలింగ్ కు హాజరు కానున్న మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు 'మైనారిటీ స్టేటస్' సర్టిఫికేట్ కొరకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. నీట్ ద్వారా యంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల్లో కౌన్సిలింగ్ కు మైనారిటీ స్టేటస్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందని, గతంలో ఈ సర్టిఫికేట్లను, విద్యార్థులు తాము చదివిన పాఠశాలల నుండి పొందేవారని, రాష్ట్ర రెవిన్యూ శాఖ వారు గత యేడాది విడుదల చేసిన జీ.ఓ లో విద్యార్దులు తహశీల్దార్ కార్యాలయం నుండే మైనారిటీ స్టేటస్ సర్టిఫికేట్ పొందాలని, ఇందుకు గాను రెవిన్యూ శాఖ విడుదల చేసిన దరఖాస్తు ఫారంతో పాటు ఓ.సి, బిసి-సి, బిసి-ఈ, బిసి- బి కుల సర్టిఫికేట్ , 10వ తరగతి టి.సి, అధార్ కార్డు లేదా రేషన్ కార్డు, నీట్ -24 ర్యాంక్ కార్డు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 13 వరకు రాష్ట్రంలోని కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ మరియు ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న ఆలిండియా 'నీట్' కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ లో తప్పక 'మైనారిటీ స్టేటస్' సర్టిఫికెట్ ను జతచేయవలసి ఉంటుందని అన్నారు. కావున మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్ లు, సిక్కులు, జైనులు, బౌద్దులు, జోరాస్ట్రీయన్ లు ఈ మైనారిటీ స్టెటస్ సర్టిఫికెట్ లు పొందేందుకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం మరియు మైనారిటీ స్టేటస్ దరఖాస్తు ఫారం కొరకు 8520860785, నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విదానాలను నిరసిస్తూ వివిద సంఘాల ఆందోళన.




**నాగర్ కర్నూల్ ఆగష్టు 9(అక్షరం న్యూస్ )**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిల పడుతుందని. మన జాతీయ వనరులు సంపదను లూటీ చేస్తుందని ,ఎందరో త్యాగదనుల పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్రాన్ని నేడు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తీవ్రంగా బిజెపిని విమర్శించారు. నాడు స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైందని భారతదేశాన్ని క్విట్ ఇండియా స్ఫూర్తితో కాపాడుకునే బాధ్యత దేశ ప్రజలపై ఉందని. మన దేశాన్ని రక్షించుకునేందుకు పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు ఆగస్టు 9 నుండి 14 వరకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జన జాగరణ నిర్వహించాలని జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి కార్మికులు ,రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మారేడు శివ శంకర్. సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కృష్ణాజీ. బాల్ రెడ్డి .ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్న పాక శ్రీను. నాయకులు ఏకాంబరం. బాల పీరు కపిలవాయి గోపిచారి. కొత్త రామస్వామి. జి. శివ. హూసేన్. వి. వెంకటేష్. మధు. తదితరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బిజెపి మోడీ ప్రభుత్వ విధానాల పైన నినాదాలు చేశారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాల నశించాలని, మోడీ కార్మిక వ్యతిరేక విధాలు నశించాలని, బిజెపి డౌన్ డౌన్, కార్పొరేట్ మోడీ డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు

# వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడు బండి అందజేత..




**ఖమ్మం/వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాపా చంద్రకళ ఆర్థిక సహకారంతో రోజువారి జీవనోపాధి నిమిత్తం వీధి వ్యాపారం చేసుకొనే రాజశేఖర్ నగర్ కు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు కు 12 వేల రూపాయలు
విలువచేసే తోపుడు బండి ని అందజేస్తున్నామని జివిస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు అన్నారు.
ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్, కట్ల సురేష్ ,తాటికొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మరోసారి అవకాశం కల్పించే విధంగా ప్రజాప్రతినిధులు సేవలందించాలి

- బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజలనుంచి తగిన గుర్తింపు
- పదవి విరమణ పొందినా ప్రజాక్షేత్రంలోనే ఉండాలి కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు
- సుజాతనగర్ రైతువేదికలో మండల ప్రజా పరిషత్తుల పాలకవర్గం వీడ్కోలు సభలు



**భద్రాద్రి జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ ఆగస్టు.09/ అక్షరం సుజాతనగర్ :**
ప్రజా ప్రతినిధిగా భాధ్యతను అప్పగించిన ప్రజలకు నిస్వార్ధంగా, రాజకీయలకు అతీతంగా సేవలందించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ పాలకవర్గం వొడ్కోలు సభ సాయిరాం ఫంక్షన్ హాల్లో మరియు సుజాతనగర్ మండల పరిషత్ విడ్కోలు సభ సుజాతనగర్లోని రైతువేదికలో శుక్రవారం జరిగింది. కార్యక్రమాలకు కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజలు అప్పగించిన భాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించామని సంతృప్తితో పదవి విరమణ పొందినప్పుడే ప్రజలు మరో సారి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తారనే విషయాన్ని మరవొద్దన్నారు. సుజాతనగర్ మండల సమగ్రాభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని, ఇప్పటికే వివిధ గ్రాంటులు, పథకాలతో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర ప్రజా మౌలిక వసతుల కల్పించామని, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మండల అభివృద్ధికోసం చేస్తున్న కృషికి ప్రజా పరిషత్ పాలక మండలి సంపూర్ణంగా సహకరించిందని తెలిపారు. పదవి విరమణ పొందిన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజా క్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగించి మండలాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివోలు చలపతిరావు, బానోత్ భారతి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపివోలు శ్రీనివాస్, భూక్యా శ్రీను, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ శాఖల అధికారులు శివలాల్, వెంకటస్వామి, రఘు, మాజీ ప్రజా ప్రతినిధులు, వసంత, బిందు చౌహాన్, సోనా, భూక్యా పద్మావతి, నూనావత్ గోవిందు, కుంజా రాంబాబు, కొమరం లలిత, బాతుల మానస, భద్రమ్మ, భద్రం, శిరీష, తదితర ఎంపిటిసిలు, స్థానికులు భూక్యా దస్రు, జక్కుల రాములు, రాజశేఖర్, కుమారి హన్మంతరావు, శాపావట్ రవి, జర్పుల ఉపేందర్, బోడ రాములు, జర్పుల శ్రీను, ధర్మారావు, బాలు లక్ష్మీనారాయణ, దండు నాగేశ్వర్ రావు, మండే చంటి, కొమారి కృష్ణ, హనుమంతు, హత్తిరమ్, హరి, భద్రు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# భూ కేటాయింపు ఉత్తర్వులు జారీ

## మంత్రి తుమ్మల విశేష కృషి ...



ఖమ్మం /తల్లాడ ఆగస్టు 9( అక్షరంన్యూస్)
రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుకున్నదే లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. తాను ఎమ్మెలేగా గెలిచిన నాటి నుంచి జిల్లాతో పాటు తన నియోజకవర్గంలో
పలు అభివృద్ధి చేయాలని నిర్ణయించి ఆ పనులను మరింత వేగంగా చేసేలా చర్యలు తీసుకున్నారు. తాజాగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు స్థలం చూడటంతో పాటు శ్రీస్వామి నారాయణ్ ఇంటర్నేషన్ స్కూల్‌కు సైతం స్థలాన్ని చూడాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు మంత్రి తుమ్మల ఆదేశం మేరకు స్థలాల సేకరణ పూర్తి చేశారు.తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలితంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మొత్తంగా 35ఎకరాల 06కుంటల భూమిని అవసరంగా గుర్తించగా... ఇందులో ఖమ్మంఅర్బన్ మండలం బల్లేపల్లిలోని సర్వే నెంబర్ 137లోని 17ఎకరాల 26కుంటల భూమి, మండల కేంద్రమైన రఘునాథపాలెంలో సర్వే నెంబర్ 218లో 17ఎకరాల 20 కుంటల భూమిని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి నవీన్‌మిట్టల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా మండల కేంద్రమైన రఘునాథపాలెంలో శ్రీ స్వామి నారాయణ్ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్‌కు వివిధ సర్వే నెంబర్లలో 13ఎకరాల 10న్నర కుంటల భూమిని కేటాయిస్తూ నవీన్‌మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు. అతి తక్కువ సమయంలోనే ఖమ్మంలోని మెడికల్ కళాశాలకు, రఘునాథపాలెంలో స్వామి నారాయణ్ పాఠశాలకు భూమి కేటాయింంపుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి స్థానికులు అభినందనలు చెప్తున్నారు.

# మోడల్ కూరగాయల మార్కెట్‌ను పూర్తి చేయాలి ..

**ఖమ్మం/ వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డు లో వున్న మోడల్ కూరగాయలు మార్కెట్ నిర్మాణం పనులు అసంపూర్తిగా ఆగిపోయాయని దీని వలన కూరగాయల వ్యాపారస్తులు వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు పలు సమస్యల దృష్టికి తీసుకోని వెళ్లి వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత వినతి పత్రం అందచేశారు. వైరా బస్ స్టాండ్ నుండి పాత కూరగాయల మార్కెట్ రోడ్డు ను ఎండీ ఓ ఆఫీస్ వరకు విస్తరించాలని దానికోసం తగిన నిధులు మంజూరు చేయాలని అదే విదంగా వాసవి కళ్యాణ మంటపం నుండి కేవీ సి మ్ కాలేజీ రోడ్డు మరింత అధ్వానంగా ఉందని పరిశీలించి నిధులు మంజూరు చేయాలని ఐదో వార్డ్ కౌన్సిలర్ మాది నేని సునీత మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు వివరించారు. అధికారులతో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని వారు తెలిపారు



# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి కి వినతి

## 1600 మెగా వాట్ల నూతన విద్యుత్పత్తి కేంద్రాలు నిర్మించాలి టిఆర్.వీకే. ఎస్ రాష్ట్ర నాయకులు :చారుగుండ్ల

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.09/ అక్షరం న్యూస్**

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ని కలిసి టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రి పొంగులేటి ని సన్మానించి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పర్యటన కు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని టిఆర్.వీకే.ఎస్ సంఘ పక్షనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా విద్యుత్ కార్మికుల ,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా ఏపీఎఫ్ టు జిపిఎఫ్ ,కార్మికుల, ఉద్యోగుల పదోన్నతులు, ఆర్టిజన్స్ కార్మికుల పదోన్నతులు మరియు కేటిపిఎస్ ఓ అండ్ ఎం లో 800 మెగావాట్ల 2 సూపర్ క్రిటికల్ ధర్మల్ స్టేషన్ల నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రం అందచేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో విద్యుత్ కార్మికుల ,ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు . దీనితోపాటు పాల్వంచ రాతి చెరువు ప్రాంతం నుండి కుంటి నాగులగూడెం వరకు కాలువలు నిర్మించాలని రోడ్డు అధ్వానంగా ఉండటం వలన ఈ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో నివసిస్తున్నందున దమ్మపేట సెంటర్ నుండి కుంటి నాగులగూడెం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రసూరి శ్రీనివాస్ , రాష్ట్ర అసిస్టెంట్ సెక్రెటరీ సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి , కేటిపిఎస్ 7 వ దశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వర రావు , రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటిలింగం ఎం.డి.అమీన్ తదితరులు పాల్గొన్నారు .



## ఈ నెల 11 న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన...

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

ఈ నెల 11 న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 2 ట్రయల్ రన్ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేయనున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు..అదేరోజు 11.30 కు కమలాపురం వద్ద పంప్ హౌస్ 3 కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ట్రయల్ రన్ చేస్తారని అనంతరం పంప్ హౌస్ వద్ద నుంచి వైరా లింక్ కెనాల్ వరకు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలసి ఏరియల్ వ్యూ చేయనున్నట్లు ,సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లు బహిరంగ సభ స్థలి పరిశీలించనున్నట్లు మంత్రి తుమ్మల ప్రకటన విడుదల చేశారు

## పాలేరు టూ పర్ణశాల వరకు పర్యాటక అభివృద్ధి పైపర్యాటక శాఖ మంత్రి జూపల్లి కి మంత్రి తుమ్మల ప్రతిపాదనలు..

ఫీల్డ్ విట్ చేయాల్సిందిగా జూపల్లికి మంత్రి తుమ్మల ఆహ్వానం...
ఈ నెల 12 న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జూపల్లి పర్యటన..





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

పాలేరు రిజర్వాయర్ నేషనల్ హైవే సమీపంలో ఉండటంతో పర్యాటక పరంగా అభివృద్ధి చేయాలని,సమీపంలో దేశంలోనే రెండో అతిపెద్ద శివలింగం కొలువైన కూసుమంచి శివాలయం ఉంది.దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన నేలకొండపల్లి బౌద్ధస్తూపం అభివృద్ధి...భక్త రామదాసు ధ్యాన మందిరం అభివృద్ధికి ప్రతిపాదనలు..ఖమ్మం లో ఖిల్లా పై రోఫ్ వే ఏర్పాటు....లకారం ట్యాంక్ బండ్ పై పర్యాటక అభివృద్ధి కి చేపట్టాల్సిన చర్యలు... వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఖమ్మం కే మణిహారం గా నిలిచేలా అభివృద్ధి చేయాలని కోరారు.వైరా రిజర్వాయర్....కిన్నెరసాని ప్రాజెక్టు...భద్రాచలం కరకట్ట వద్ద టూరిజం డెవలప్మెంట్ కోసం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని మంత్రి తుమ్మల కోరారు.....భద్రాచలం రామాయణ థీమ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనలు చేసారు.పాలేరు నుంచి పర్ణశాల వరకు టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలని భద్రాద్రి రామాలయం గోదావరి...కిన్నెరసాని అభయారణ్యం ...సింగరేణి గనులు కేటీపీఎస్ పవర్ ప్లాంట్స్ ఐటీసీ హెవీ వాటర్ ప్లాంట్ తో వినోదం తో పాటు వైజ్ఞాకంగా పర్యాటకులకు ఆహ్లాదం కలిగించేలా పర్యాటక అభివృద్ధి చేయడానికి మంత్రి తుమ్మల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని కోరారు.ఈ నెల 12 న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు రానున్నట్టు మంత్రి తుమ్మల కు తెలిపారు..

## ఘనంగా అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

అంబాయమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. శుక్రవారం దేవాలయం మొదటి వార్షికోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెల్లవారుజామున అంబాయమ్మ తల్లి అభిషేకము వేద పండితులు నడుమ నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో గణపతి హోమం నిర్వహించారు. ఈ హోమంలో స్థానిక వాసులైన పిట్టల లక్ష్మణ్ దంపతులు, రిపోర్టర్ రవికుమార్ దంపతులు శివముదిరాజ్ దంపతులు, వాసు గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి వార్షికోత్సవ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా కస్తూరి నరేందర్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ కోఆప్షన్ సభ్యులు తాజ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కుక్కల శ్రీనివాస్, పిట్టల వినయ్, సంత మౌని నాగార్జున, నరేష్ లు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలందరి సహకారంతో విజయవంతం చేశామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 వ డివిజన్ హిమాయత్ సాగర్ అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటి, దోమల లార్వా పెరగకుండా నీటిని తొలగించారు. 10 వ డివిజన్ సాయిబాబా కాలనీలో రోడ్ల వెంట పెరిగిన గడ్డి తీయుటను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో గత ఐదు రోజులుగా చేస్తున్న కార్యక్రమాలను విరివిగా చేపట్టాలన్నారు. తద్వారా పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారమవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో 12 వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ గౌడ్, బిల్ కలెక్టర్లు మహిపాల్ రెడ్డి, నవీన్, శానిటరీ జవాన్లు తౌఫీక్, స్వీపర్లు, కామాటీలు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

నార్సింగి మున్సిపాలిటిని హరిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయమని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 10 వ వార్డు మంచిరేవులలో, 3 వ వార్డు కోకపేట్ లో నిర్వహించిన వనమహోత్సవంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో వృక్ష సంపదను పెంపొందించడం, దోమల వృద్ధిని తగ్గించి ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించిపరిసరాల పరిశుభ్రతకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గోపాల విజయ్ బాబు, కౌన్సిలర్లు లంకల పద్మ, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డీఈ నరసింహ రాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్ గారు, ఆర్ ఐ అఖిల్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు9/అక్షరం న్యూస్:**

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినో త్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్ట ణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్ర వారం మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ర్పడడంలో యూత్ కాంగ్రెస్ కీలకపాత్ర పో షించిందని అన్నారు ఈకార్యక్రమంలో పట్ట ణ యూత్ అధ్యక్షుడు సిద్దు మండలఅధ్య క్షుడు కురుమ సాయిబాబా ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాయి బా బాగౌడ్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహర్ ఖాద్రి వెంకట్ సర్దార్ సుధాకర్ న ర్సింలు మహిపాల్ చిన్నా తదితరులు కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు



## నార్సింగి నూతన కమిషనర్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

నార్సింగి మున్సిపాలిటీ నూతన కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ కౌన్సిల్ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. కమిషనర్ సానుకూల దృక్పథంతో ఉన్నట్లు మున్సిపల్ చైర్మెన్ వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ విజయ్ బాబు, కౌన్సిలర్లు ఉషారాణి , ప్రవళిక కిరణ్, శివారెడ్డి, దుర్గేష్, పద్మ, గండిపేట్ మండల్ కాంగ్రెరెస్ పార్టీ అధ్యక్షుడు కె.అశోక్ యాదవ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట్‌లో రెచ్చిపోయిన వీధికుక్క

- చిన్నారి పై దాడికి పాల్పడిన శునకం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

కోకాపేట్ లో వీధికుక్క రెచ్చిపోయింది. గుడిసెలో పడుకున్న దివ్యాంగ బాలుడిపై విచక్షణారహితంగా దాడి చేసింది. కోకాపేట్‌లోని సబితానగర్ లో గుడిసెలో పడుకున్న 7 సంవత్సరాల దివ్యాంగ బాలుడి పై విచక్షణారహితంగా దాడి చేసి బాలుడి పురుషాంగాన్ని కొరికివేసింది. వీధి కుక్క ఒక్కసారిగా అరచిన బాలుడు బాలుడి కేకలు విని గుడిసెలోకి స్థానికులు వచ్చారు. వీధి కుక్కను వెళ్ల గొట్టి బాలుడిని ఆసుపత్రికి తరలించారు. బాలుడిని చూసి చిన్నారి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. ఈ మేరకు చిన్నారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిత్య జీవితంలో అలవరచుకోవాలి

- కౌన్సిలర్ ఉషారాణి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

స్వచ్ఛతనం- పచ్చదనం కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైందని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని 17 వ వార్డులో నిర్వహించారు. అందులో భాగంగా వార్డులోని పాత మున్సిపల్ కార్యాలయంపై పై కప్పు పై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఎండిపోయిన చెట్లను కొమ్మలని తొలగించారు. 17 వ వార్డుకు చెందిన రాధా తన దగ్గర ఉన్న పాత అల్మారి, పాత వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో రూపొందించిన కార్యక్రమాలను ప్రజలు నిత్యం జీవితంలో అలవరచుకోవాలని తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఉద్దేశ్యం అదే అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ ఉషారాణి, వార్డ్ ఆఫీసర్ మంజుల, మీనాక్షి, సోనీ జనార్ధన్ రెడ్డి, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగుల చవితిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ ఉషారాణి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

నాగేంద్రస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శుక్రవారం శ్రావణమాసం నాగుల చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా ప్రాంతాలలో నాగేంద్ర స్వామి దేవాలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళా భక్తులు సందడి కనిపించింది. ఆయా ప్రాంతాలలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



# సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి లింక్ కెనాల్ నిర్మాణ పనులనుఏన్కూరు వద్ద తనిఖీ చేసిన.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

యుద్ధప్రాతిపదికన ఏన్కూరు లింక్ కెనాల్ పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి లింక్ కెనాల్ నిర్మాణ పనులను ఏన్కూరు వద్ద మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలయజ్ఞం లో భాగంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2400 కోట్లతో 3.75 లక్షల ఎకరాల ఆయకట్టు కొరకు రాజీవ్ ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూపకల్పన చేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం రీడిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టు గా పేరు మార్చి, 2.75 లక్షల ఆయకట్టు చూపెట్టి రూ. 18 వేల కోట్ల అంచనా ఖర్చు పెంచిందని తెలిపారు. అప్పటికే ప్రాజెక్టు కొరకు అప్పటి ప్రభుత్వం రూ. 1000 కోట్లకు పైగా ఖర్చుపెట్టిన తర్వాత, గత ప్రభుత్వం రీడిజైన్ చేసి రూ. 8000 కోట్లు ఖర్చుపెట్టిందని, పనులు సవ్యంగా చేపట్టక, ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్ది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు, రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా సుమారు 8.7 కి.మీ. లింక్ కెనాల్, 16 వేల క్యూసెక్కుల డిశ్చార్జ్ తో, ఎన్ఎస్పీ పాత ఆయకట్టు 1.35 లక్షల ఏకరాలతోపాటు, వైరా, లంకాసాగర్ మీడియం ప్రాజెక్టులు, తెలంగాణ లోని 15 మండలాల్లో ఉన్న మైనర్ ఇర్రిగేషన్ ట్యా%శీ%క్ ల స్థిరీకరణ కు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో పనులు పూర్తయి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకొనున్నామని ఆయన తెలిపారు. గ్యాస్ లైన్ షిఫ్టింగ్, మరికొన్ని అడ్డంకులు అధిగమించి, మొదటి విడతగా గోదావరి నీటిని ఎన్ఎస్పీ ఆయకట్టు 1.75 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి వేగంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం రైతుపక్షపాతి అని మంత్రి అన్నారు. ఇప్పటికే ఒక రూపాయి నుండి లక్షన్నర రూపాయల వరకు అమలుచేశామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో రూ. లక్షన్నర నుండి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి విడతగా రూ. 22500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాబోయే కొద్ది రోజుల్లో ముగ్గులు వేయనున్నట్లు ఆయన అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి అర్హులకు అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం గడచిన 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్ విడివిడిగా అందజేయుటకు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ దిశగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దామోదర రాజ నర్సింహ, తాను సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. ధరణి తో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మోక్షం కల్పిస్తామని, దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుత రెవెన్యూ చట్టం తీసుకొస్తామని అన్నారు. నాలుగు గోడల మధ్య, నలుగురితో కాకుండా, ప్రజల ముందు చట్టం పెట్టి, ఈ నెల 2 నుండి 23 వరకు సవరణలు, సలహాలు, మార్పులు చేర్పులు కావాలనుకుంటే ఎవరు ఇచ్చిన మంచి సలహాలు చిత్తశుద్ధి తో ప్రజల, భూములున్న రైతుల కోసం స్వీకరిస్తామని అన్నారు. ఒక రోల్ మోడల్ చట్టాన్ని రూపకల్పన చేస్తామన్నారు. ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తామని, ప్రభుత్వ సొమ్ము, భూమికి కాపలాగా ఉంటామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస్, కల్లూరు ఆర్డీవో రాజేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తు తీర్చిదిద్దేది చదువని, ప్రతిఒక్కరు చదువుకోవాలి...





## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

ప్రజల భవిష్యత్తు తీర్చిదిద్దేది చదువని, ప్రతిఒక్కరు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ నుండి జెడ్పి సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువు ఒకటే మూలమని అన్నారు. చదువు ద్వారా ఎంతటి స్థాయినైన చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆదివాసీ సాంప్రదాయాల ద్వారా నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఆర్థికంగా కాకుండా, ఆరోగ్యపరంగా, ప్రకృతిలో మమేకమై, ఒక చక్కటి సంతోషకరమైన జీవనం గడపడం ఆదివాసీల నుండి నేర్చుకోవాలన్నారు. ఆదివాసీలు మారుమూల ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని, విద్యాపరంగా, ఆరోగ్యపరంగా, మౌళిక వసతుల పరంగా సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నుండి, జిల్లా యంత్రాంగం నుండి పూర్తి మనసుతో సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి స్థానిక గిరిజన భవనంలో ఆదివాసీల జెండా ఆవిష్కరణ చేసి, కొమురం భీం, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిజన భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏవో నారాయణ రెడ్డి, ఏటిడివో లు, ఏసీఎంఓ లు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులకు తల్లిపాలనే అందించాలి : పడమటి శ్రీధర్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

చిన్నారులకు తల్లిపాలను అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలని గ్రామ పెద్దలు జిల్లా నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని శివరాంపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల ఆవశ్యకత గురించి వివరిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన బిడ్డకు తల్లిపాలను అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, సూపర్వైజర్ ఎస్ పద్మజ, డిసి శ్రీనివాస్, బీసీ రూప, డాక్టర్ వందన, గౌరీ, భాగ్య, స్రవంతి, అంగన్వాడీ టీచర్లు వసంత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం అన్నప్రసనం చేయించారు.

## నార్సింగి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కృష్ణమోహన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ : నార్సింగ్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కృష్ణమోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ గా ఆయన విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వరమే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు.

## కరెంట్ షాక్ తో మృతి చెందిన కుటుంబాలకు కరెంట్ శాఖ ఇన్సూరెన్స్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 09(అక్షరం న్యూస్)**

గత కొన్ని రోజుల క్రితం జమ్మికుంట మండల వాస్తవ్యులు కొమ్ము కొమురయ్య మేకల కాపరి ఓదెల మండలంలోని జీలకుంట గ్రామ శివారు ప్రాంతంలో మేకలు కాస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరణించగా ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా రూ.5,00,000 /- లక్షల ఆర్థిక సహాయాన్ని మృతుడి సతీమణి అయిన కొమ్ము లక్ష్మి కి మరియు ఓదెల మండలం, రూపు నారాయణపేట గ్రామానికి చెందిన వనపర్తి రమణయ్య రెండు కాడేడ్లు వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్ కీ గురై మరణించగా శుక్రవారం రోజున సుల్తానాబాద్ పట్టణంలో ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా రూ.40,000 /- ఆర్థిక సహాయాన్ని రమణయ్య కి అందించిన శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆర్థిక సహాయ పొందిన వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని కాపాడటం ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 09/ అక్షరం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు కృషి చేశామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని టీఎన్జీవిఎస్ కాలనీ పార్క్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని డిసి రవి కుమార్, స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా అవగాహన లేనివారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్, కాశిగారి యాదగిరి, బి.శ్రీనివాస్, మాస్నా వెంకటేష్, రాము గౌడ్, ఎం.రాజు, యేసు, రమేష్, స్థానిక నాయకులు ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నియామకానికి రాత పరీక్ష



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 9/అక్ష రంన్యూస్:**

ఎల్లారెడ్డిడివిజన్పరిధిలోని ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట్ మండలాలకు సంబంధించి మొత్తం8రేషన్ డీలర్లకు శుక్ర వారం ఎల్లారెడ్డి ప్రభుత్వకళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు 67మంది దరఖాస్తు చేసుకోగా 52 మంది మాత్రమేపరీక్షకు హా జరయ్యారుపరీక్ష కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ పరిశీలించారు.

## పంచాయతీరాజ్ లో ఏ ఈ ఈ ఉద్యోగం సాధించిన ఎల్లారెడ్డి వాసి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 9/అక్ష రం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెం దిన మంద్రు సంగీత శ్రీనివాస్ దంపతుల కుమారుడైన మంద్రు సంజయ్ గత ఏడాది మే 22, 2023 లో జరిగిన తెలంగాణ పబ్లి క్ సర్వీస్ కమిషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిం చి పంచాయతీ రాజ్ రూరల్ ఇంజనిరింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ ఈ ఈ ఉద్యోగాన్ని సాధించాడు,ఆగస్టు 2, 2024 న పరీక్షల ఫలితాల్లో 175వ ర్యాంకు సాధిం చి ఏ ఈ ఈ ఉద్యోగం సాధించడంతో తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టణా నికి చెందిన బంధుమిత్రులు స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

## అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 9/అక్ష రం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈర్యా లీ అటవిశాఖ కార్యాలయం నుండి గాంధీ చౌక్ మీదుగా బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అనంతరం అటవి శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒ క్కరు మొక్కలు నాటాలని మొక్కలు నాట డమే కాకుండా వాటినిసంరక్షించాలని సూ చించారు.ప్రతి ఇంటి ఆవరణలో 6 మొక్క లు నాటి పచ్చదనం పరిశుభ్రత వాతావర ణ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ పృథ్వీరాజ్, ప లు మండలాల బీట్ ఆఫీసర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# వచ్చే పంటలోపు గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా నీళ్ళు అందిస్తాం

**రైతుల సంప్రదాయ పంటలు కాకుండా ఆర్థిక వృద్ధి ఉండే పంటలు ,వ్యవసాయాధారిత అనుబంధ రంగాల పై దృష్టి సాధించాలి**

**మహిళలు స్త్రీ శక్తి పథకాలు ఉపయోగించుకొని మహిళా సాధికారత సాధించాలి**

**రైతు అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్/చిగురుమామిడి/ ఆగస్టు 09(అక్షరం న్యూస్)**

వచ్చే పంట లోపు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రైతులు పెట్టుబడులు తగ్గించి సంప్రదాయ పంటలు కాకుండా అధిక లాభాలు ఆర్జించే పంటల పై దృష్టి సారించాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.వ్యవసాయాధారిత అనుబంధ పథకాల పై చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి, ముది మాణిక్యం క్లస్టర్ ల వారీగా,రైతువేదిక లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు లక్ష రూపాయలు , లక్ష 50 వేల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు.ఆగస్టు 15 నుండి 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందని పేర్కొన్నారు.రుణమాఫీ రాని వారు వ్యవసాయ అధికారులకు వివరాలు ఇవ్వాలనీ,ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ స్కీమ్స్ లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ రాని వారు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆఫీస్ లో వివరాలు ఇవ్వాలన్నారు.రైతులు సంప్రదాయంగా పండే వరి, మొక్కజొన్న, పత్తి కాకుండా రెట్టింపు ఆదాయం వచ్చే పంటలు వేయాలనీ వ్యవసాయ అనుబంధ రంగాలకు పాడి పరిశ్రమ , పశు సంపద పై దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల పై రైతులకు అవసరమైన అప్లికేషన్లు ,లోన్లు తమ కార్యాలయంలో ఉన్న వారు సహకరిస్తారన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకాలను ఉపయోగించుకొని మహిళా సాధికారత ఆర్థిక వృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఉపాధి హామీ లో పంట పొలాల చదును , రోడ్లు వేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు.

వ్యవసాయం అనగానే వరి,మొక్కజొన్న , పత్తి పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటల పై దృష్టి సారించాలనీ అధికారులు సూచించారు. అందులో భాగంగా ఆయిల్ ఫాం సాగు ,డ్రాగన్ పంట ,కూరగాయలు , మామిడి , దానిమ్మ , నిమ్మ , బత్తాయి , జామ, కొబ్బరి ,అరటి పంటల సాగు చేయవచ్చన్నారు. ఈ పండ్ల తోటల కోసం 40 శాతం సబ్సిడీ ఉంటుందని డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సి ,ఎస్టీ లకు 100 శాతం సబ్సిడీ అండగా ,బీసీ లకు 90 శాతం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఆయిల్ ఫాం సాగులో అంతర పంటల కోసం ఎకరాకు ప్రతి సంవత్సరానికి 4500 ప్రభుత్వం నుండి అందిస్తుందని..ఈసాగు వల్ల మూడున్నర సంవత్సరాల పంట దిగుబడి ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ప్రతి ఎకరాకు 57మొక్కలు అవసరమవుతాయని పూర్తిగా ప్రభుత్వమే మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో అంతర్ పంటల సాగు కూడా చేయవచ్చని దీనికి చీడ పీడలు ఉండవని ,కోతుల బెడద ఉండదని అధికారులు వివరించారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకి ఎకరాకు 64 వేల సబ్సిడీ ఉంటుందని అధికారులు తెలిపారు. దీని వల్ల పంట రావడం ప్రారంభం అయితే అధిక ఆదాయం సాధించవచ్చన్నారు.మల్బరీ కి ప్రభుత్వం మంచి ప్రోత్సాహం అందిస్తుందని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని అధికారులు తెలిపారు. ఒకసారి పంట రావడం ప్రారంభమైతే సంవత్సరానికి 7 పంటలు వస్తాయని ఇప్పటికే పంట సాగు చేస్తున్న రైతులు తెలిపారు. దీనికి కోతులు ,అడవి పందుల బెడద ఉండదన్నారు. డైరీలో పీఎం ఈజిపి కింద లక్ష రూపాయల నుండి మొదలు 20 లక్షల వరకు యూనిట్స్ ఉంటాయని ఇందులో గేదెలు ,ఆవులు ఉంటాయని రైతులకు 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు కోళ్ళల్లో లేయర్లు , బాయిలర్లు ఏదైనా పెట్టుకోవచ్చన్నారు. దీనికి కూడా సబ్సిడీ వర్తిస్తుందన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 500 గొర్రెలు ,25 పొట్టేల్ల ఒక యూనిట్ గా కోటి రూపాయల వరకు ఉన్న దీనిలో 50 లక్షల వరకు సబ్సిడీ రాగ మిగిలిన దానిని బ్యాంకుల నుండి లోన్ ,కొంత మేర రైతు నుండి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విభాగంలో పందుల పెంపకం కూడా ముఖ్యమైనదని 60లక్షలు ఉన్న యూనిట్ లో 30లక్షల వరకు సబ్సిడీ ఉండగా మిగిలిన దానిలో బ్యాంక్ లోన్ , రైతు కొంత మేర చెల్లించాల్సి ఉంటుంది. పశువుల పాక కోసం 100 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సొసైటీ ల కింద ఉన్న చెరువుల్లో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లలు వేస్తుందని తెలిపారు. సొసైటీ సభ్యులకు 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. చేపల చెరువుల కోసం రెండున్నర ఎకరాల భూమి ఉంటే ప్రభుత్వం ఏడున్నర లక్షల వరకు సబ్సిడి ఇస్తుందన్నారు..

ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూములు లేవలింగ్ , బోర్లు ఎండిపోకుండా ఫాం పాండ్స్ నిర్మించుకోవచ్చన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మలేరియా , డెంగ్యూ కేసులు రాకుండా నిల్వ నీరు లేకుండా చూడడం తో పాటు ఫీవర్ సర్వే లాంటివి చేస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం లబ్దిదారుల కోసం ఇప్పటి వరకు వందకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్,ఆర్డీవో మహేశ్వర్ ,మండల స్పెషల్ ఆఫీసర్, శ్రీనివాస్, తహసిల్దార్ రమేష్,ఎంపిడివో కాజా మైనుద్దీన్, మండల వ్యవసాయ శాఖ అధికారి రంజిత్ రెడ్డి, మండల వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల రక్షణకై ఐక్య ఉద్యమాలు చేయాలి

**సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**

**సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 9/ అక్షరం న్యూస్ :**

ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మార్కెట్ సెంటర్ లో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు ప్రభుత్వాలు ఆర్భాటంగా హడావుడి చేసి ఆ తరువాత మరలా ఆదివాసి దినోత్సవం దాకా మరిచిపోతున్నారని విమర్శించారు. ఇప్పటికే అనేక ఆదివాసి గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్యం అందక సరైన రహదారి సౌకర్యాలు లేక సరైన పౌష్టిక ఆహారం లేక అనేకమంది ఆదివాసి గిరిజనులు అవస్థలు పడుతూ ప్రాణాలు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హడావుడి కార్యక్రమాలు మానుకొని వారి అభివృద్ధి కోసం వారి హక్కుల కోసం యువత ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే నిజమైన ఆదివాసులకి ఆదివాసి దినోత్సవం జరుపుకునే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసినారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలైన ఆదివాసి గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు ఇవాల్టి కూడా పోడు వ్యవసాయలపై ఆధారపడుతూ సరైన టెక్నాలజీతో వ్యవసాయం చేసే అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని కూడా సమసమాజ స్థాపనలో భాగంగా అన్నింట భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వైవి రామారావు పట్టణ కమిటీ సభ్యులు డి లక్ష్మి, నాగరాజు, కోరాడ శ్రీను ,లక్ష్మణ్ ,కొరసా రవి, రామకృష్ణ ,రాధ, కనక శ్రీ, సక్కుబాయి ,తదితరులు పాల్గొన్నారు

# ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

**ప్రాచీన చరిత్ర, సంస్కృతి,**
**సాంప్రదాయాలకు నిలువుటద్దం ఆదివాసీలు...**
**అడవి బిడ్డలైన గిరిజనులు ప్రకృతి ప్రేమికులు...**
**సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం,**
**నిష్కల్మషమైన జీవితాలకు సాక్షులు ఆదివాసులు...**
**బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసులే...**
**ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ జి పాటిల్ ఐటిడిఏ పిఓ బి రాహుల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 9/ అక్షరం న్యూస్ :**

ఇతిహాస, నాగరికత, సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో నిలువుటద్దం ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు శుక్రవారం భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ,గంటల దొర, మల్లు దొర ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్ లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ప్రపంచంలో 7 భాషలు ఉన్నాయని 90 శాతం భాషలు ఆదివాసి కి సంబంధించిన వని, భాషలు లేని ఆదివాసీలు5 శాతం మాత్రమే ఉన్నారని ఆదివాసీలు తక్కువ మంది మాత్రమే భాషలో మాట్లాడతారని ఇలా ఉండడం వల్ల మన భాష సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. దాదాపు పది కోట్ల మంది జనాభా తెలుగు మాట్లాడతారని, అమెరికా దేశం వారు కూడా తెలుగు నేర్చుకొని మాట్లాడడానికి ప్రయత్నిస్తారని, అయినా వారి సాంప్రదాయాన్ని భంగం కలిగించుకోరని, ఆదివాసి కుటుంబాలు వారి పిల్లలకు చిన్నప్పటినుంచి సంస్కృతి సాంప్రదాయాలు భాషలోని ప్రాముఖ్యతను తల్లిదండ్రులు నేర్పించాలని అన్నారు.

గిరిజనులకు సేవ చేయటం ఒక అదృష్టం

జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్

ఆదివాసి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగటం ఒక అదృష్టంగా భావిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివాసి దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర రాకముందు బ్రిటిష్ వారు మన అటవీ సంపాదనను కొల్లగొడుతుంటే ఆదివాసి మహనీయులు వారిని అడ్డుకొని పోరాడి అడవులు అంతం కాకుండా కాపాడటం వలనే ఈరోజు అటవీ ఫలాలను సేకరించి మనం జీవిస్తున్నామని ఆయన అన్నారు. మనభూమి మన అడవి మన బుప్పంట మన హక్కు అని కాపాడుకుంటూ ఆర్గానిక్ పంటలు వేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందాలని ఆదివాసి గిరిజన అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని జిల్లా కలెక్టర్ పాటిల్ స్పష్టం చేశారు.

ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతాం

ఐటీడీఏ పిఓ బి రాహుల్

గిరిజన విద్యార్థులను విద్యాభివృద్ధి కి ఐటిడిఎ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని గిరిజన విద్యార్థి విద్యార్థుల సంస్కృతి సంప్రదాయాలు వారి భాషను పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటిడిఏ పిఓ బి రాహుల్ కోరారు. ఆదివాసి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి విద్యార్థుల అభివృద్ధి కొరకు ఆశ్రమ పాఠశాలలు గురుకులాలు కళాశాలలు నెలకొల్పామని ప్రతి పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కూడా ఐటీడీఏ ద్వారా అనేక రకాలుగా గిరిజన విద్యార్థులకు అందిస్తున్నామని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసి పిల్లలు అనారోగ్య బారిన పడకుండా న్యూట్రిషన్ ప్రోటీన్ ఆహారాన్ని అందిస్తున్నామని ఆదివాసి గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి ప్రత్యేక వైద్య సదుపాయాల అందిస్తున్నామని ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఒక పండగ వాతావరణం లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని బి రాహుల్ తెలిపారు.

స్వచ్ఛమైన మనసు కలిగిన వారే ఆదివాసీలు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

మోసాలు ద్వేషాలు తెలియని స్వచ్ఛమైన మనసున్న ఆదివాసి బిడ్డలకు సేవ చేసే అదృష్టం కలగటం ఒక గొప్ప వరంగా భావిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభిప్రాయపడ్డారు. భద్రాచలంలో జరిగిన ఆదివాసి దినోత్సవం వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి విద్యార్థులు విద్యను అభ్యసించి మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూనే గ్రామాలలో బాల్య వివాహాలు వంటి అనాగరిక చర్యలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. గిరిజన విద్యార్థులు చెడు స్నేహాలతో పాటు మార్కద్రవి అలవాటులకు దూరంగా ఉండాలని పౌష్టిక ఆహారం తీసుకుంటూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రానిచ్చాలని ఆయన కోరారు.

అంతకుముందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మరియు వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు వివిధ గిరిజన సంఘాల నాయకులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ , ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, డి ఎం జిసిసీ దావీద్, మేనేజర్ ఆదినారాయణ, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్,గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర ,పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, శ్రీరామ్ మూర్తి, సుధారాణి ,అరుణ , వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 9/ అక్షరం న్యూస్ :**

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ జరిగిన నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు, కార్మికులకు , వ్యవసాయ కార్మికులకు, మహిళలకు, ఇతర అన్ని వర్గాలకు, వ్యతిరేకంగా ఉన్నదని గతంలో వారు ప్రకటించిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన మాట ఏమో గాని ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుపరం చేస్తూ యువతను మరింత నిరుద్యోగులుగా మారుస్తున్నదని కనీస వేతనం 26,000 ఇమ్మంటే దానిని అమలు చేయకుండా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తున్నదని రైతులు అనేక నెలల పాటు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి వాటి రద్దును సాధించుకున్న వాటి స్థానంలో కొత్త చట్టాలను రూపొందించి రైతులకు వ్యవసాయ కార్మికులకు ఉపయోగము లేని విధంగా ఉన్నదని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కి నిధులు తగ్గిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నదని మహిళా హక్కులకు భంగం కలిగిస్తూ అనేక చట్టాలు రూపొందిస్తూ మహిళ హక్కులను కాలరాస్తున్నదని కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడులను తీసుకొచ్చినదని తీసుకొచ్చిన వాటిని రద్దు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ ఈ రోజున స్థానిక పాత మార్కెట్ సెంటర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి గాంధీ సాక్షిగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం ఉన్న వారికి దోసి పెట్టడం కాకుండా కేవలం అంబానీ , అధాని లాంటి వాళ్ళని పోషిస్తూ మిగతా పేద ప్రజల వర్గాల మొత్తాన్ని దోసి వారికే పెడుతున్నదని ఈ విధానాన్ని రద్దు చేసి రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, ఐద్వారాష్ట్ర కమిటీ సభ్యులు డి లక్ష్మి, సిఐటియు నాయకులు వై వెంకట రామారావు , నాగరాజు,జి. లక్ష్మణ్, డి.రామకృష్ణ కెవిపిఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్ ,గిరిజన సంఘం నాయకులు కొరసా రవి ఇంకా ప్రజాసంఘాల నాయకులు సక్కుబాయి, రాధా, కనక శ్రీ, వెంకట్రావు ,నాగమ్మ, లక్ష్మీకాంతం, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో వైద్య సదుపాయాలు కల్పించాలి..

**జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి..**

**తల్లాడ ప్రాథమిక వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ కి వినతి పత్రం అందజేసిన.**

**బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు**




**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఈ సీజన్లో ప్రతి ఇంటికి జ్వరంతో బాధపడుతూ ప్రజలు చాలా త్రీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు.ఈ సమస్యను బిజెపి తల్లాడ మండల శాఖ గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి వారి బాగోగులు తెలుసుకొని శుక్రవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రత్న మనోహర్ కి వివరించివినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మండలంలో ఏ గ్రామం చూసినా ప్రతి కుటుంబం జ్వర బారినపడి గత వారం రోజుల నుంచి తీవ్రమైనటువంటి అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యులు అందుబాటులో లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కొందరు మధ్యవర్తులను ఆశ్రయించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రోగులకు తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల యొక్క రోగాలతో చెలగాటమాడుతూ నగరంలోని పెద్ద ఆసుపత్రులకు పంపిస్తూ ప్రజలనుంచి వేల రూపాయలను దండుకుంటున్నారని తెలిపారు.ఈ ప్రక్రియను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామని చేశారు. ప్రభుత్వ వైద్యులు ఏఎన్ఎం లు వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజల బాగోగులు చూసుకోవాలని జ్వర బాధితులు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ప్రత్యేక వైద్యులను పిలిపించి క్యాంపులు నిర్వహించి సరైన మందులు ఇచ్చి పారిశుధ్రతను తెలియజేసి ప్రజల ఆరోగ్యం బాగుపరచాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు వైద్యుల పేరుతో ఇంజక్షన్లు చేసి ప్రజల ప్రాణాలను బలిగొంటున్నటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి వారిపై చర్యలు చేసుకోకుండా వదిలేశారని తెలిపారు ఇలాంటి ఇంజక్షన్లు చేసే నకిలీ వైద్యులను నియంత్రణ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనుక తక్షణమే ప్రభుత్వ డాక్టర్లు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తక్షణమే ప్రజలకు వైద్యం అందించకపోతే భాజపా ఆందోళన చేస్తుందని ప్రజలకు వైద్యం చేసేంతవరకు ప్రజల తరఫున మండల శాఖ పోరాడుతుందని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ తెజావత్ బాలాజీ, నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు మండల కార్యదర్శి రాయల రమేష్, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఐటీడీఏ ప్రత్యేక చర్యలు

**ఐటీడీఏ పీఓ బి. రాహుల్.**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 9/ అక్షరం న్యూస్ :**

గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఐటీడీఏ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామని, గిరిజన విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు మరియు వారి యొక్క భాషను కాపాడుకుంటూ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాలలు గురుకుల పాఠశాలలు కళాశాలల ఈఎంఆర్ఎస్ పాఠశాలలు నెలకొల్పామని, ప్రతి పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, ముఖ్యంగా గిరిజన బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో కరెంటు మరియు మంచినీరు మెనూ ప్రకారం భోజనము ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామని, నిరుద్యోగ యువతకు వృత్తి శిక్షణలు ఇప్పిస్తున్నామని, డిగ్రీ పీజీ చదివిన పిల్లలకు క్యారియర్ గైడెన్స్ ద్వారా శిక్షణలు ఇప్పిస్తున్నామని, పదిమంది పీజీ విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాదులోని సాయి మందన ఇన్స్టిట్యూట్లో గ్రూప్ శిక్షణ ఇస్తున్నామని, గిరిజన గ్రామాలలోని చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న స్పోర్ట్స్ పాఠశాలలకు అన్ని క్రీడలకు సంబంధించి త్వరలో క్రీడా పరికరాలు అందిస్తామని, ప్రస్తుతం రెండు మండలాలలో గిరిజన రైతులు ఆర్గానిక్ పంటలపై దృష్టిసారించినందున అన్ని మండలాలకు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసుకునే విధంగా చర్యలు చేపడుతామని, తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందే పంటలు మునగ చెట్లు పామాయిల్ చెట్లు పండ్లతోటలు వేసుకునే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని, ఎమ్మెస్ ఏం యు యూనిటీ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి కృషి చేస్తామని, త్వరలో భద్రాచలంలో గిరిజనులు సేకరించే అటవీ ఫలాలను మరియు ఇప్పపూల సేకరణ సంబంధించిన నూనె తయారు చేసే యంత్రాన్ని నెలకొల్పుతామని ఆయన అన్నారు. గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకే సంప్రదించవచ్చని గిరిజనులకు సూచించారు.

## బి.కే ఎన్క్లేవ్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా..

**- అసోసియేషన్ అధ్యక్షులు జి.నరేందర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి ఆగస్టు 9 అక్షరం ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ పరిధిలో గల బి.కే ఎన్క్లేవ్ కాలనీ అభివృద్ధికి తోడ్పడుతూ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహాయ సహకారలతో బి.కే ఎన్క్లేవ్ కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని బి.కే ఎన్ క్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. కాలనీ ప్రజలకు అందుబాటులో ఉండి రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నానని, కాలనీ వాసులు వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని డెంగ్యూ, మలేరియా, జ్వరాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలనీ అభివృద్ధి కి కార్పొరేటర్, ఎమ్మెల్యే కృషి చేస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి అన్నారు. అసోసియేషన్ సభ్యులఅందరం సమిష్టిగా కృషి చేసి బి.కే ఎన్ క్లేవ్ కాలనీ నీ ప్రగతి పథంలో నడుపుతామని ఆయన అన్నారు.

## సింగరేణి డైరెక్టర్ జీఎం సివిల్‌లకు వినతిపత్రం అందజేసిన సివిల్ కాంట్రాక్టర్స్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:** సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్.వి.కే శ్రీనివాస్ కు జిఎం సివిల్ సూర్యనారాయణ కు ఆర్జీ-1, ఆర్జి-3 ఏరియాలకు సంబంధించిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడారు.. శుక్రవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ కు ఆర్జి-1,ఆర్జి-3 కాంట్రాక్టర్స్ సంబంధిత అధికారులను కలిసి తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాంట్రాక్ట్ కార్మికుడు డ్యూటీకి రాకపోతే ఆ పెనాల్టీని, కాంట్రాక్టర్ బిల్లు నుండి రికవరీ చేసే విధానం రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా సివిల్ వర్క్స్ సంబంధించిన ఎస్.ఆర్ 2021-22 రిలీజ్ చేసి ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయ్యిందని సంవత్సరానికి ఒక్కసారి చొప్పున ఎస్.ఆర్ రిలీజ్ చేయగలరని, వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు. పై సమస్యలపై సింగరేణి ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్ లు రాజలింగు, రాంరెడ్డి, రాజమొగిలి, టి కృష్ణ, నాడెం సమ్మయ్య, నాడెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడల్లో ఇండియా జట్టు విజయంతో సంబరాలు

**- తెలంగాణ హాకీ ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్**



శేరిలింగంపల్లి ఆగస్టు 9 అక్షరం ప్రతినిధి చందానగర్ డివిజన్ పి జె ఆర్ స్టేడియం లో ఓలింపిక్ లో హాకీ క్రీడల్లో ఇండియా జట్టు విజయం సాగించడం పట్ల తెలంగాణ హాకీ ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. హాకీ విజయం సాదించడం పట్ల చందానగర్ పిజెఆర్ స్టేడియంలో పలువురు క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేయడంతో పాటు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం కొండ విజయ్ మాట్లాడుతూ హాకీ క్రీడ కు పూర్వ వైభవం రావడం ఖాయమని 2020, 2024 ఓలింపిక్ లో హాకీ జట్టు కాంస్య పథకం సాదించడంతో పలు క్రీడకారుల్లో ఏంతో సంతోషం నింపిందని పేర్కొన్నారు, కాంస్య పథకం సాదించిన ఇండియా హాకీ జట్టుకు ప్రత్యేక శుభాకాంక్షలను క్రీడాకారులు తెలియచేశారు. తెలంగాణ హాకీ ఆద్వర్యంలో అక్టోబర్ నెలలో హాకీ జాతీయ పోటీలు నిర్వహిస్తున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కోచ్ లు నవీన్ , మహేశ్ , లక్ష్మణ్, శ్రీకాంత్, వెంకటేశ్, రవి తో పాటు పలు క్రీడాకారులు చిన్నారులు పాల్గొన్నారు.

## బైండోవర్ అయిన ముగ్గురు వ్యక్తులకు జరిమానా..

**- బైండోవర్ అయిన వ్యక్తులు మళ్ళీ నేరానికి పాల్పడితే చట్ట పరమైన శిక్ష తప్పదు**

**- వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ**




**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఆగస్టు - 09 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు యేంద్రాల నాగరాజు, కిరణ్ కుమార్, మరియు శ్రీనివాస్, లను గత సంవత్సరం బైండోవర్ చేయటం జరిగింది. బైండోవర్ అయిన తర్వాత భూమి తగాదాల కారణం గా వారి పై కేసు నమోదు కావటం తో వేములవాడ రూరల్ మండల తహసీల్దార్ శుక్రవారం రోజున వారికి నిర్దేశించిన రూపాయలు 10,000/- రూపాయల చొప్పున మొత్తం 30,000/- రూపాయలు జరిమానా విధించటం జరిగింది. ఈ సందర్బంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతి మాట్లాడుతూ శాంతి భద్రత లకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తు గా బైండోవర్ చేయటం జరుగుతుంది అని, బైండోవర్ నందు తహసీల్దార్ నిర్దేశించిన గడువు లోగా ఏదైనా కేసు వారి మీద అయినట్టు జరిగితే బైండ్ డౌన్ చేయటం జరుగుతుంది దీని ప్రకారం అట్టి వ్యక్తుల కు షూరిటీ మొత్తం లేదా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది కాబట్టి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఏదైనా చట్ట పరమైన సమస్య ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలి కానీ చట్ట వ్యతిరేకం గా వ్యవహరించకూడదు అని వేములవాడ రూరల్ ఎస్సై మారుతి తెలిపారు.

## శ్రీఆంజనేయ ఫెర్టిలైజర్స్ షాప్ ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే తనయుడు విఘ్నేశ్ నాయక్...

**ఖమ్మం/ వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ షాప్ ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విగ్నేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మందులు అమ్మకాలు చేపట్టి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలందరితో కలుపుకొలుపుగా ఉండే సైదులు నాయక్ షాపును ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసూరు శీను, రాయల పుల్లయ్య, మోష, గుడివాడ వెంకటేశ్వర్లు (బాంబే), భానోత్ భరత్ నాయక్, ఏవో బాలాజీ, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు నరసింహారావు, గుగులోతు శ్రీను, బాణోత్ రవిందర్, బాణోత్ వెంకట్ , గుగులోతు సోమ్లా, వైరా నియోజకవర్గ యువజన నాయకులు తుళ్లూరి శరత్, తోటకూర గోపి,షేక్ జాన్ పాషా, గాదె నరేశ్ , షఫీ, దినేష్ పాల్గొన్నారు.



# రామగుండం కార్పొరేషన్‌లో ముగిసిన స్వచ్ఛ ధనం- పచ్చదనం




**జ్యోతి నగర్ ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం "స్వచ్చదనం %-%పచ్చదనం" కార్యక్రమం నిర్వహిస్తున్నదని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్చదనం %-%పచ్చదనం కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ర్యాలీ , మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట పచ్చ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాలుష్య%శీ% ఎక్కువగా ఉండే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆక్సిజన్ అందించే చెట్లను పెంచడం ప్రతి ఒక్కరూ భాద్యతగా భావించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే దోమలు , ఈగలను నివారించడానికి నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమానికి ప్రజల%శీ%తా సహకరించాలని కోరారు. స్వచ్చదనం -, పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేసిన వివిధ విభాగాల అధికారులు , సిబ్బందికి , ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వచ్చదనం %-% పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా ఐదు రోజుల పాటు ప్రతి రోజూ ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆఖరి రోజైన శుక్రవారం అవగాహన ర్యాలీ , మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ సిబ్బంది , స్వశక్తి మహిళల సహకారంతో డివిజన్ లలో డ్రై డే పట్ల ప్రజలకు అవగాహన కల్పించి నిలువ ఉన్న నీటిని తొలగించడం తదితర కార్యక్రమాలతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆద్వర్యంలో జ్వర సర్వే కూడా చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. స్వచ్చ రామగుండంగా తీర్చిదిద్దడానికి ప్రజలు ఆరు బయట చెత్త పడవేయకుండా మున్సిపల్ వాహనాలకు ఇచ్చి సహకరించాలని అలాగే




నగరంలో పచ్చదనం పెంపొందడానికై మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.

ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయం నుండి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం వరకు మెప్మా, నగర పాలక సంస్థ , అటవీ శాఖ అధికారులు , సిబ్బంది , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు , విద్యార్థినీ విద్యార్థులు , ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ క్యాడెట్లు ర్యాలీ గా తరలి వెళ్ళి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ , స్థానిక అటవీ శాఖ అధికారి రహమతుల్లా , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవయ్య , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు, సెక్రెటరీ రాజు , ఇ ఇ రామన్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 09 (అక్షరం న్యూస్):** వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి తీసుకుపోయే విధంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటీడీఏ ( వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ) నిధులు రూ. 30 లక్షలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడ లోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం వీటిడీఏ నిధులు రూ. 2 కోట్లతో వేములవాడ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎకరం విస్తీర్ణంలో పార్క్, ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను నిర్మించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ సమీపంలో ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఒక మినీ పార్కు లాగా ఏర్పాటు చేస్తామని వివరించారు. గుడి చెరువులో కలుస్తున్న మురుగునీరు పట్టణ అవతలి వైపు నుండి తీసుకుపోవడానికి రూ.మూడు కోట్లతో నేడు భూమి పూజ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.





**రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు..**

మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులను కేటాయించామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు.గతంలో నేను శృంగేరి పీఠం ని దర్శించుకున్న సమయాన రాజన్న ఆలయ అభివృద్ధిపై వారితో చర్చించానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పరికరాలు ప్రభుత్వ విప్, కలెక్టర్ అందరితో కలిసి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో టాయిలెట్స్ పురుషులు, మహిళల కోసం రెండు వేరువేరుగా నిర్మించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. పట్టణంలోని చిన్నారులకు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కు ఎంత ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, తహసిల్దార్ అర్బన్ మహేష్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బోధకాలు నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

**- డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ప్రభుత్వ వైద్యులు...**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు9/అక్షరం న్యూస్:** బోధకాలు వ్యాధి నివారణకు రెండేళ్ల వయసు దాటిన వారంతా డి ఈసీ, ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన బొద (ఫైలేరియా )వ్యాధి నివారణ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ,కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్లో అన్ని విద్యాసంస్థలలో ప్రేయర్ సమయంలో ప్రకటనల రూపంలో చైతన్యం కల్పించడం, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృత ప్రచారం టామ్, టామ్, చేయడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో బోదకాలు వ్యాధితో బాధపడుతున్నవారు అధికంగా ఉన్నందున ఈ మాత్రలను మింగి బోదకాలు నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ వ్యాది మొదట జ్వరం, బిల్లలు కట్టడం, తదితార లక్షణాలతో మొదలై తరువాత బోదకాలుగా మారుతుందని,ఇది వ్యక్తీ కాళ్ళకు చేతులకు, ఇతర అవయవాలకు వ్యాప్తి చెందుతుందన్నారు.




దోమకాటు ద్వారా వ్యాదికారక సూక్ష్మక్రిములు ఒకరి నుండి మరియోకరికి చేరి వ్యాధిని కల్గిస్తాయి. ఈ వ్యాధి నివారణకు సంవత్సరానికి ఒకసారి ఒక మోతాదు ఐవర్ మొకటిన్, డి ఇసి., అల్బెండజోల్ మాత్రలు ఇచ్చే పద్దతిని ఉత్తమమైన మార్గముగా గుర్తించారన్నారు.ఈ మాత్రలు మింగడం వలన ఈ చిన్న క్రిములు ఒక్కసారిగా నాశనం అవుతాయి. జబ్బు రాకుండా నిరోదిస్తాయి. ఆహరం తీసుకున్న తరువాతనే మాత్రలు మింగవలన్నారు. యం. డిఎ మందులు గర్భిణీ స్త్రీలకూ ఇవ్వకూడదని,యం డిఎ మందులు దీర్ఘకాళిక రోగులకు, గుండె జబ్బు, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాది కలవారికి ఇవ్వకూడదన్నారు.

మాత్రలు మింగిన తర్వాత కొందరికి జ్వరం, తలనొప్పి లాంటివి కనిపించవచ్చని,వెంటనే ఆరోగ్యకార్యకర్తను కలవాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని గ్రామాల్లో ఆశా, ఏఎన్. ఎం., అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ , స్వయం సహాయక బృందాల సభ్యులు బృందంగా ఏర్పడి,పలు సేవా సంఘాల సభ్యులను కలుపుకొని ఇట్టి కార్యక్రమములో పాల్గోవాల్సిందిగా పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంగమ్మ, వ్యవసాయాధికారులు, రెవిన్యూ, ఆశ కార్యకర్తలు, వెలుగు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పెంచలయ్య

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ - ఆగస్టు - 09 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గా శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ చారి డాక్టర్ పెంచలయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఆసుపత్రి సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన పెంచలయ్యను జిల్లా వైద్యాధికారి వసంతరావు, వైద్యులు సంతోష్ చారి, అనిల్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకుడు నాగరాజు లు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మండల అధికారులు



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి /ఆగష్టు9(అక్షరం న్యూస్):** స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం చివరి రోజు శుక్రవారం మండల ప్రత్యేక అదికారి రాంలాల్ తో కలిసి ఎంపిడిఓ కృష్ణయ్య మండల పరిదిలోని గట్టునెల్లికుదురు, పెద్దూర్, ఆలేరు, బొప్పల్లి, బోడబండతాండా, వట్టిపల్లి గ్రామాలను సందర్శించి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, పాఠశాలలు సందర్శించి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపిఓ లింగయ్య, ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- పెద్ద మునగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను..**

**ఖమ్మం/వైరా ఆగస్టు 9 (అక్షరంన్యూస్):** ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కొనిజర్ల మండలంలోని పెద్దమనగాల గ్రామం మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి నీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. లేకుంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. దోమలు వల్ల వచ్చే విష జ్వరాలు డెంగీ జ్వరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు. గ్రామంలో సెక్రటరీ సుధీర్ అధ్వర్యంలో శానిటేషన్, బ్లీచింగ్ పనులు జరుగుతున్నాయని, పారిశుధ్య కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారని వారని ప్రభుత్వం గుర్తించి పర్మినెంట్ చేయాలని కొరినారు. అదే విధంగా ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులో వున్నందున ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందుతున్నాయని ఏఎన్ఎం, ప్రభమని ఆశావర్కర్లు నిత్యం అందుబాటులో వుంటున్నారని తెలిపారు. ప్రజలు వ్యాధులు పట్ల అవగాహనతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా నాగుల పంచమి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -09(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమిని పురస్కరించుకొని పలుదేవాలయాల వద్ద భక్తు ల రద్దీ అధికంగా కనిపించింది. పంచమి రోజు శివునికి రుద్రాభిషేకం నిర్వహిం చడంతో పాటు నాగదోషం ఉన్న వారు నాగులకు పాలు పోయడం, రాహువు దోషం ఉన్న వారు నాగులను పూజిస్తే దోషం నివారణ అవుతుందని భక్తుల నమ్మకం. ముఖ్యంగా నాగుల చవితి, పంచమి రోజు నాగులకు అభిషేకం చేసి అలంకరించి పాలు పోసి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ. పంచమిని పురస్కరించుకొని స్థానిక, పలు గ్రామాల్లో రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో, అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భక్తులు అధిక సం ఖ్యలో విచ్చేసి నాగుల విగ్రహాలకు పూజలు చేసి పుట్టలో పాలు పోశారు. భారతీయ సంస్కృతిలో నాగ పూజకి ఒక గొప్ప విశిష్టత ఉంది. ఈ పంచమినాడు పుట్టలో పాలుపోసి తమ పిల్ల పాపాలని చల్లగ చూడాలని మహిళలు నాగదేవతకు తమ మొక్కులను చెల్లించుకుంటారని భక్తులు తెలిపారు. పుట్టకు పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలుపోసి తమకు మొక్కులు తీర్చుకున్నారు. పలు ఆలయాల్లో పూజలు చేసిన మహిళలు పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ పంచమి కావున మహిళలు ఉపవాస దీక్షల్లో పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టం యధావిధిగా కొనసాగించాలి...

**- వక్ఫ్ చట్టం సవరణ బిల్లు ను అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలి..**
**- ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ -ఉల్ -హక్( ఖమర్)**



**ఖమం /తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్):** వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించేందుకు వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 1995 వక్ఫ్ చట్టంలోని పలు నిబంధనలను సవరించాలని కేంద్రం భావిస్తోంది. వక్ఫ్ చట్టం యధావిధిగా కొనసాగించాలని వక్ఫ్ చట్టం సవరణ కు ప్రయత్నిస్తున్న బీజేపీ పార్టీ కి గుణపాఠం చెప్పాలని ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ -ఉల్ -హక్( ఖమర్) అన్నారు. వక్ఫ్ చట్టం సవరణ బిల్లు ను అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ముస్లిం మతాన్ని టార్గెట్ చేస్తూ వక్ఫ్ చట్టం సవరణ చేసి మైనార్టీల ఆస్తులు కొల్లగొట్టాలని చూస్తుందని అన్నారు. పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీతో పాటు మిగతా రాజకీయ పార్టీలు కలిసి రావాలని సవరణ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తున్న నూతన చట్టాల పట్ల బిజెపి పార్టీ వైఖరిని ముస్లిం మేధావులు ముస్లిం సమాజం ఇతర రాజకీయ పార్టీలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర శ్రమ రత్న పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం..

**- భారతీయ కళోత్సవలు,..నృత్యోత్సవాల నిర్వహణ...**
**- విద్య, వైద్య కళ రత్న, సేవ రత్న, న్యాయ రత్న, శ్రమ రత్న అవార్డుల ప్రధానోత్సవం...**

**జ్యోతి నగర్ ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ రామ విద్యానికేతన్,ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, మదర్ ఇండియా బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ కళోత్సవాలు, నృత్యోత్సవలు రాష్ట్ర స్థాయి శ్రమ రత్న,విద్య రత్న కళ రత్న, సేవ రత్న, ప్రతిభ రత్న,న్యాయ రత్న పురస్కారాలకు దరఖాస్తుల ను ఆహ్వానించారు. .వివిధ రంగాలలో శ్రమ పడుతూ సంస్థలకు పేరు తీసుకొస్తున్న శ్రమ జీవులకు విశిష్ట, వినూత్న, ప్రతిభ కలిగిన సేవకులకు, కళాకారులకు,ఈ అత్యుత్తమ పురస్కారాలను ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రముఖుల చేతుల మీదుగా ఈ నెల ఆగస్టు 31 శనివారం నాడు గోదావరిఖని లోని ప్రముఖ హాల్ లో పంపిణీ చేయనున్నట్లు ఇరు సంస్థల ప్రతినిధులు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ముఖ్య సలహాదారులు శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ సూర్యదేవర వెంకటేశ్వరరావు, మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ కమిటీ ముఖ్య లు పచ్చల. సురేష్ బాబు, కండరవు సుధారాణి, రంగా ప్రసన్న, రాణి శర్మ తెలిపారు. మరిన్ని వివరాలకు ట్రస్ట్ సెల్ ఫోన్ నెంబర్ :9704652590, 9704510758 లకు సంప్రదించగలరని వారు కోరారు.

# బోధకాలు నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 8(అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని ఆగస్టు 10 అనగా రేపటి నుండి 25 వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఎండీఎ (మాస్ డ్రగ్ అడ్మిస్ట్రేషన్) బోధకాలు వ్యాధి నివారణకు రెండేళ్ల వయసు దాటిన వారంతా డి.ఈ.సీ, ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికార్లు డాక్టర్ ప్రత్యూష మురళిధర్ అన్నారు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్లో అన్ని విద్యాసంస్థలలో ప్రేయర్ సమయంలో ప్రకటనల రూపంలో చైతన్యం కల్పించడం, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృత ప్రచారం టామ్, టామ్, చేయడం జరుగుతుందన్నారు,మన జిల్లాలో బోదకాలు వ్యాధితో బాధపడుతున్నవారు అధికంగా ఉన్నందున ఈ మాత్రలను మింగి బోదకాలు నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ వ్యాది మొదట జ్వరం, బిల్లలు కట్టడం, తదితార లక్షణాలతో మొదలై తరువాత బోదకాలుగా మారుతుంది. ఇది వ్యక్తీ కాళ్ళకు చేతులకు, ఇతర అవయవాలకు వ్యాప్తి చెందును.

దోమకాటు ద్వారా వ్యాదికారక సూక్ష్మక్రిములు ఒకరి నుండి మరియోకరికి చేరి వ్యాధిని కల్గిస్తాయి. ఈ వ్యాధి నివారణకు సంవత్సరానికి ఒకసారి ఒక మోతాదు ఐవర్ మొకటిన్, డి.ఇ.సి., అల్బెండజోల్ మాత్రలు ఇచ్చే పద్ధతిని ఉత్తమమైన మార్గముగా గుర్తించారు. ఈ మాత్రలు మింగడం వలన ఈ చిన్న క్రిములు ఒక్కసారిగా నాశనం అవుతాయి. జబ్బు రాకుండా నిరోదిస్తాయి. ఆహారం తీసుకున్న తరువాతనే మాత్రలు మింగవలయును. యం.డి.ఎ మందులు గర్భిణీ స్త్రీలకూ ఇవ్వకూడదు. యం.డి.ఎ మందులు దీర్ఘకాళిక రోగులకు, గుండె జబ్బు, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాది కలవారికి ఇవ్వకూడదు. మాత్రలు మింగిన తర్వాత కొందరికి జ్వరం, తలనొప్పి లాంటివి కనిపించవచ్చు. వెంటనే ఆరోగ్యకార్యకర్తను కలవాలి. ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని గ్రామాల్లో ఆశా, ఏ.ఎన్. ఎం., అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ , స్వయం సహాయక బృందాల సభ్యులు బృందంగా ఏర్పడి,పలు సేవా సంఘాల సభ్యులను కలుపుకొని ఇట్టి కార్యక్రమములో పాల్గోవాల్సిందిగా పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

10 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు బూత్ లెవల్ లో మాత్రలు పంపిణీ ఉంటుందని, 13 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు ఇంటింటి కార్యక్రమంలో మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, మిగిలిన వారికి 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మాత్రలు మింగించబడునని ప్రోగ్రాం అధికార్లు డాక్టర్ ప్రత్యూష మురళిధర్ తెలిపారు ఈకార్యక్రమంలో ఏఎన్ఎం లు ఆశావర్కర్లు హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలు చోరీ చేస్తున్న నిందుతుడు అరెస్ట్..

**- రిమాండ్‌కు తరలింపు...**
**- ఇన్‌స్పెక్టర్ ఉదయ్ కుమార్**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 9 (అక్షరంన్యూస్):** పార్క్ చేసిన ఆటోలు చోరీ చేస్తున్న నిందుతుడిని ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈరోజు మధ్యాహ్నం సమయంలో ఓల్డ్ బస్ స్టాండ్ వెనుక వైపు ఎంట్రీ గేటు వద్ద అప్పి ఆటో %ఋా-04 ఖూా%-1871తో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తి అదుపులోకి తీసుకొని విచారించగా ఖమ్మం రూరల్ మండలం,గుడిమళ్ళ గ్రామానికి చెందిన గోసుల వెంకన్న, 23 సం,,గా గుర్తించినట్లు తెలిపారు. మద్యానికి, చెడు వ్యసనాలకు బానిస అయిన నిందుతుడు వెంకన్న 2023 సం.లో సూర్యాపేటలో ఒక ఆటో దొంగతనం చేసిన కేసులో జైలుకు వెళ్లి, 6 నెలలు జైలు శిక్ష అనుభవించిన ఆనంతరం తన స్వంత గ్రామమైన గుదిమళ్ళ వచ్చి కొన్ని రోజులు మంచిగానే వుంటూ.. సుతారి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, కూలీ పనుల వలన వచ్చే డబ్బులు తన వ్యసనాలుకు సరిపోక పోవటం వలన మళ్ళి దొంగతనాలు చేయాలనీ నిర్ణయించుకొని ది. 06.08.2024 న ఖమ్మం వచ్చి ఉదయం సుమారు 07.30 గంటల సమయంలో పంపింగ్ వెల్ రోడ్, ఖమ్మం వద్ద ఖాళి ప్రదేశములో ఉన్న ఒక అప్పి ఆటో %చీశీ.ఋా-04 ఖదీ%-0478 ను దొంగాలించాడని, అదే రోజు సాయంత్రం సుమారు 17:30 గంటల సమయంలో ఖమ్మం స్నేహ దయాగ్నస్టిక్ సెంటర్ వెనుక వైపు ఖాళి ప్రదేశంలో ఒక అప్పి ఆటో %చీశీ.ఋా-04 ఖూా%-1871 ను దొంగలించుకొని ఇంటికి తీసుకొని వెళ్ళినట్లు నిందుతుడు వెల్లడించారని తెలిపారు. నిందుతుడు నుంచి రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ చోరీ సంబంధించి ఖమ్మం 3 టౌన్ మరియు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన క్రైమ్ వర్టికల్ హెడ్ కానిస్టేబుల్ సంజీవ్ మరియు కానిస్టేబుల్ హరికృష్ణ లను అభినందించారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం'లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి





**- మండల ప్రత్యేక అధికారి లత**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -09(అక్షరం న్యూస్ ):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా భాగస్వాములు కావాల ని, దీంతో మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ముస్తాబాద్ మండల ప్రత్యేక అధికారిని లత అన్నారు స్వచ్ఛధనం -పచ్ఛధనము కార్యక్రమం లో భాగంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కస్తూరిబా పాఠశాల లో విద్యార్థిని లతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటి పెంచాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. అపరిశుభ్రత, పర్యావరణం దెబ్బతినడంతో వింత వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని, వీటిని అరికట్టాలంటే సమిష్టిగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం బాలికల ప్రభుత్వ పాఠశాల లో, మండల కేంద్రం లో ఇంటి ఇంటికి వెళ్లి పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి కుండిలను, పూల కుండీలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పనికి రాని టైర్లు, బకెట్లలో, ఖాళీ కొబ్బరి బొండాలలో నీళ్లు నిల్వ ఉంచకూడదన్నారు. ఖాళీ చేసి పనికి రాని వస్తువులను పడేయలని, కూలరులో ఉన్న నీళ్లను తీసివేసి శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే వీటన్నింటి వలన రోజుల తరబడి నిల్వ ఉన్న నీటిలో లార్వా, దోమలు వృద్ధి చెంది ఆరోగ్యానికి హాని చేస్తాయని తెలిపారు. ప్రజలు కూడా సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, రోజుల తరబడి నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజలంద రూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ప్రధాన రహదారి వెంటc ఉన్న మెకానిక్ షాప్ లు తనిఖీ చేశారు. పాత టైర్లలో నిలువ ఉన్న నీటిని తొలిగించారు. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు అనంతరం రహదారి వెంట ఉన్న ప్లాస్టిక్ ను తొలగించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లత, తహసీల్దార్ సురేష్ మండల పంచాయతీ అధికారి బి వీరయ్య, , ఏ పీ ఎం ఆనంద్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, పాఠశాల స్పెషల్ అధికారి శ్రీలత,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, కస్తూరి భా పాఠశాల ప్రదానోపాధ్యాయురా లు శ్రీలత, ఉపాధ్యాయులు ఏ ఎన్ ఎమ్ లు ,ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు, ఐ కే పీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

**- మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఒక్కరోజు ధర్నా**
**- హరేరామ, హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రతిపాదనను విరమించుకోవాలి**
**- స్కూళ్లల్లో ఒక్కరోజు వంట కార్యక్రమంనిలుపుదల**
**- జిల్లా సిఐటియు మధ్యాహ్న భోజన రంగం కమిటీ పిలుపు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 09 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాఠశాలలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల గుడ్ల బిల్లులు, గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు చెల్లింపులు యధావిధిగా చెల్లింపులు చెల్లించడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నెలకు 2000 , రూపాయలు వేతనం ఏదైతే ఉందో గత నాలుగు నెలల నుంచి విడుదల చేయకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఈ ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు పొట్ట కొట్టే విధంగా, హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భోజనం అందించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది, ఆ ప్రయత్నాన్ని విరమించుకొని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా వంట తయారీ ఆలోచన ఏదైతే ఉందో ఈ ప్రభుత్వం విరమించుకోవాలి. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చింది. తీరా అధికారంలోకి వచ్చినాక మధ్యాహ్న భోజన కార్మికులను పక్కకు జరపాలని ఆలోచన ఏదైతే ఉందో అది చాలా దుర్మార్గ చర్యగా మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ భావిస్తుంది. ఇప్పటికే వారు కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న పని కాస్త పక్కకు జరుగుతే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, అలాగే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్నటువంటి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని జిల్లా మధ్యాహ్న భోజన రంగం కమిటీ తరఫున



ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈనెల 13వ తారీఖు నాడు జిల్లా వ్యాప్తంగాఒక్కరోజు ధర్నా కార్యక్రమంలో భాగంగా ఈ ప్రభుత్వం తీసుకునే అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఒక్కరోజు ధర్నా కు మధ్యాహ్న భోజన రంగం కార్మికులు జిల్లాలోని అన్ని



మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్మికులు ఈ నెల 13వ తారీకు నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుకు రావాలని ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన రంగం సంఘం కమిటీ తరఫున పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, మరియు జిల్లా ఐద్వారంగం కార్యదర్శి జవాజి విమల , అలాగే మధ్యాహ్న భోజన కార్మికులు ఎం, బాబాయ్, రాధా, లత, వి లావణ్య, అనిత, లక్ష్మీనరసవ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609